Regd. No. H. 18.

విడిప్రతి 30 పైసలు

శుక్రవారం 18-5-73

కౌసా +

చెంబామదుసేవించుట, వెంట నేలక్కువంగా బాధ నివారణయగును. కళ్ళె ప్పీగా తెగిపోయి హాయిగానుండును. 'ఇసినోఫీలియా' కు చాలా మంచిది. వ్యాధిని శాశ్వతముగా నివారించి శరీరమునకు బలముకలిగించు అత్యుత్తమ ఔషధము వె: 200ml. రూ. 4-25

వి. యస్. శర్మా,
రాయశీవీధి - నెల్లూరు.

జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుంగారు

సంపుటి 45 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 19

18-5-73 తేది శుక్రవారంనుండి
నెల్లూరు శ్రీ లీలామహల్ లో
18, 19, 20 తేదీలలో
ఉదయం ఆటలు కలవు

A Candidate for
A "Killing"
ఎ క్యాండిడేట్ ఫర్ ఎ కిల్లింగ్

Stg.
ANITAEKBERG

తెన్నేటిమీదకూడా 'బ్రహ్మాస్త్రం'?

ఆంధ్ర కాంగ్రెస్ వేర్పాటువాదులకు డాక్టరు చెన్నారెడ్డి నాయకత్వం!

(మా హైదరాబాదు విలేఖరి)

రాష్ట్రంలో ప్రశాంత పరిస్థితులు నెలకొన్నాయనడానికి నిదర్శనం- ప్రభుత్వోద్యోగులు తమ విధులకు హాజరుకావడం, విద్యార్థులు పాఠశాలలకు వెళ్ళడం అని కాంగ్రెసు అగ్రనాయకులు అన్నా ఒప్పుకావిస్తూవచ్చారు. ఇకే అందరూ విస్మరించిన మరో విషయం- చాలాముఖ్యమైన విషయం- గతవారమే మనం గుర్తుచేసుకోగలిగాం. అది మననాయకులసంగతి; ఎన్ని నాలుగురోజులు మూగనోము పట్టగలిగితే పరిస్థితులు వాటంతటవే యింకా తొందరగా కుదుటపడగలవన్న సంగతి. ఇంతకాలం ఈ సత్యం మనం మరచాం.

రాష్ట్రసమస్యపై వేర్పాటు వాదుల తీర్మానం అనంతరం ఒక చిన్న తుఫాను చెలరేగే సూచనలు కన్పడ్డాయి. అది కూడా- వేరేపార్టీ పెట్టాలనే నిర్ణయాన్ని తంగలోత్రొక్కి తద్విరుద్ధంగా తీర్మానం చేసినందుకు కాదు, తమకు తామే కాంగ్రెసుతో తెగతెంపులు చేసుకుంటామని ప్రస్తావలో, కాంగ్రెసు అధ్యక్షుడు రాజీనామాలు గీకరించేదాకా తాము కాంగ్రెసు వారుగానే వుంటామని హైదరాబాదులో పరస్పరవిరుద్ధనిర్ణయాలు చేసినందుకు కాదు. అసలు ప్రత్యేక రాష్ట్ర వాదాన్ని, ఉద్యమాన్ని పెంచి, పెద్దచేసింది మాజీ ముఖ్యమంత్రి పి. వి. యేనని, ఆయన పార్టీ నాయకత్వంనుండి వైదొలగాలని కోరుతూ- అనకోకుండా చేసిన తీర్మానం చిన్నసైజు రాజకీయ సంక్షోభం సృష్టిస్తుందన్న భయం కల్పించింది.

కాని అదిజరుగలేదు. కారణమేమంటే- 'కన్యాశుల్కం'లో అగ్నిహోత్రావధానులు 'తాంబూలాలిచ్చేశాను తన్నుకుచావండి' అన్నట్లు, వేర్పాటువాదులు ఆ తీర్మానం చేసి ఎవరిదారినవారు పోయారు. నాలుగు రోజులపాటు పి. వి. నాయకత్వానవున్న సమైక్యతావాదులు గొంతులు చించుకున్నారు; ఏవేవో సవాళ్ళు విసిరారు; పి. వి. పార్టీ నాయకత్వానికి రాజీనామా చేయాలని అడిగే హక్కు వీరికెక్కడిదన్నారు. రెండురోజులు ముందు ఉస్మానియాయూనివర్శిటీ సెనెట్ ఎన్నికల్లో ఎవరెవరికి ఓట్లు యివ్వాలో పార్టీ నాయకుడుగా పి. వి. కాంగ్రెసు అసెంబ్లీ సభ్యులకు హుకుం జారీచేసినసంగతి వారికి తెలియదు. ఇంతకూ రాతుకు లొంగిన గుర్రాలైతేకదా? కానీ వేర్పాటు వాదులు మాత్రం కిమ్మనకుండా వూర్కున్నారు.

'ఈ కాంగ్రెసువాళ్ళు యిట్లా చేస్తారని అనుకున్నదే' అని శ్రీ సి. వి. కె. రావు ప్రశ్నకులు అరిచారు. ప్రతిధ్వని రాలేదు. శ్రీ తెన్నేటి విశ్వనాథం 'ఇది మహాపాపం' అని లెంపలు వాయించుకుని, 'పాపం శమించుగాక' అని [illegible] మానుకొని విశాఖపట్టణం చేరారు. ఆయన మీద కూడా 'బ్రహ్మాస్త్రం' పనిచేసి దాంతోనేది సందేహం. లంకకు లంఖిణిలాగా, లచ్చన్న పరిరక్షణలోవున్న తెన్నేటిపై అటువంటి శస్త్రం పనిచేయదు- అని సరిపెట్టుకోవాలి.

అదేవిధంగా, కేంద్ర హోమ్ మంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్ తాను వేర్పాటువాదాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తానని మద్రాసులో అన్నారు. అంతవరకే పత్రికల్లో వచ్చింది. కానీ ఆయన మనస్సులో దేనికిది అన్వయమో తెలియదు. ఆయన తమిళనాడురాక డిండిగల్ ఉపఎన్నిక కోసం. డి. ఎం. కె. కూడా ఒకనాడు వేర్పాటువాద పార్టీయేకదా? దేశంనుంచే విడిపోతానన్నది ఆ పార్టీ! అందువేత దీక్షిత్ అన్న వేర్పాటువాదం ఏదో తెలియదు. డి. ఎం. కె నాయకులు ఎన్నిక ముందుపెట్టుకొని ఆయన్ను ఛాలెంజిచేయలేక పోయారు. రెండునెలల క్రితమైతే రాష్ట్రంలోగల 'పెరా' పత్రికలందరూ దీక్షిత్‌ను మట్టికరిచి, ఆ తరి 'అవాచ్యపు మాటలు' పలికించారు పత్రికా ప్రకటనలతో ముక్కముక్కలు చేసివుండేవారు. అసలు వేర్పాటువాద నాయకులు ఒక్కరు కూడా నోరెత్తలేదు! చిత్రంగావుందికదూ! దీక్షిత్ యింతటి ధిక్కారం చేస్తే మందు మ్రింగినట్లుమ్రింగి కూర్చున్నారు.

ఒక్క డాక్టరు చెన్నారెడ్డిగారికి మాత్రమే దీక్షిత్ ప్రకటన దుర్భ్రాంతి కలిగించింది. ఏమిటీ పద్ధతు - ప్రధాని చెప్పి దానికి వేరుగా చెప్తాడు? - అనే ఆయన ఆశ్చర్యం. రాజకీయాల్లో ఆరితేరిన వ్యక్తి గనుక డాక్టరుగారు చాలా తెలివిగా, చెప్పాలి అనేది చక్కగా ఆలోచించుకుని చెప్తాడు. 'ఏదో ఈ రూప ఎన్నికలలో నిలబడి గెలవమను' అని సవాళ్ళు చేయలేదు. అంటే ఆయన ప్రకటన మరెవ్వరికీ అభ్యంతరంలేదు; ముఖ్యంగా కాసుకూడా దీక్షిత్ ప్రకటనను ఛాలెంజి చేసినట్లు రికార్డులో వుండదు. అదీ రాజకీయ దక్షత!

అందుకనే ఆంధ్ర కాంగ్రెసు వేర్పాటు నాయకులు ఆయన సలహాకు తీసుకోడానికి అంగీకరించారు. దాదాపు ఆయన నాయకత్వాన్ని మౌనంగా ఆమోదించిందనే చెప్పుకోవచ్చు. అంటే తెలంగాణా కాంగ్రెసు వేర్పాటు నాయకుడు చెన్నారెడ్డి ప్రతిపత్తి ఆంధ్రప్రదేశ్ వేర్పాటు నాయకుడుగా పెరిగిందన్నమాట! ఈ మాటంటే ఆంధ్ర కాంగ్రెసు వేర్పాటు నాయకులకు అంగీకారంగాదు. కలిసినను 'సమష్టికృషి' గాని, 'ఐక్యనాయకత్వం' కాదంటారు. ఏదేమైనా డాక్టరు చెన్నారెడ్డి తాను ఏం చేస్తున్నాడో తెలిసిచేసే నాయకుడు. అందువల్లనే డాక్టరు వేర్పాటువాదులకు సమష్టి సలహాదారుడు కావడం చాలా మంచిది.

—తరువాయి 6 వ పేజీకి



మీమీదకూడా ఇటువంటి శక్తులు పనిచేస్తాయా?- నమ్మలేము!

శ్రీ మల్లికార్జునస్వామి కామాక్షితాయి దేవస్థానము,
జొన్నవాడ, కోవూరు తా॥, నెల్లూరుజిల్లా.

బ్రహ్మోత్సవములు

22.5.73 తేది మొదలు 1.6.73 తేది వరకు

29—5—73 తేది మంగళవారం "వెండి నందిసేవ"
30—5—73 తేది బుధవారం "రథోత్సవము"
31—5—73 తేది గురువారం మ. 12 గం॥ "కల్యాణోత్సవం"
రాత్రి: "తెప్పోత్సవం"
1—6—73 తేది శుక్రవారం "ఏకాంతసేవ"

గాన భక్తులెల్లరు విచ్చేసి శ్రీ మల్లికార్జునస్వామి, కామాక్షితాయి వారల అనుగ్రహపాత్రులు కావలసినదిగా ప్రార్థన.

— ఇట్లు ధర్మకర్తలు విధేయులు —

వి. జయరామిరెడ్డి,
కార్యనిర్వాహణాధికారి.

శ్రీ డాక్టర్ జె. ఈశ్వరయ్యగారు,
చేర్మన్.
శ్రీ యన్. హరిశ్చంద్రారెడ్డిగారు,
శ్రీ అల్లాడి వాసుదేవన్‌గారు,
శ్రీ ఆర్. దశరథరామిరెడ్డిగారు,
శ్రీ డా. పి. సీతారామరావుగారు,
శ్రీ పి. రామలింగారెడ్డిగారు,
శ్రీ భీమతాటి వెంకయ్యగారు, ట్రస్టీలు.

N.B.: విశేషదినములయందు ప్రత్యేకకార్యక్రమములు కలవు.

పెండ్లిండ్లకు స్పెషల్ పట్టుచీరెలు



కంచి-ఆరణి-
బెంగుళూరు,
బెనారస్ నైలెక్సు
జపాన్ బ్యూటీ-
ఏక్‌నజర్-హిట్-
హిట్-ఈసాబిల్లా
పోషన్ శ్యారీస్

★

పెండ్లిండ్లకు కావలసిన
అన్నిరకములైన
సూటింగ్సు, షర్టింగ్సు
వున్నవి.

పెండ్లిండ్లకు కావలసిన
అన్నిరకములు మావద్ద
వున్నవి. మద్రాసు
పోనవసరంలేదు.
దయచేసి ఇచ్చటికేరాండి.

నవీన్ వస్త్రాలయ

ట్రంకురోడ్డు (ఫోన్: 888) నెల్లూరు.

కనిపించడంలేదు



కె. సుధాకరరెడ్డి

నా కుమారుడు, చిరంజీవి కె. సుధాకరరెడ్డి, వయస్సు 13 సంవత్సరాలు, వి. ఆర్. హైస్కూలులో 7 వ తరగతి చదువుతున్నాడు; 12-5-73 తేది ఉదయం నుండి కనిపించడంలేదు. కాన్వెంట్ బ్లూరంగు చొక్కా, ఖాకీ చడ్డీల మీద్దరు వేసుకొని వుంటాడు. అచూకీ తెలిసినవారు క్రింది చిరునామాకు తెలియజేయ ప్రార్థన.

కె. పి. మస్తాన్‌రెడ్డి,
లెక్చరరు,
వి. ఆర్. కాలేజి – నెల్లూరు.

ఇల్లు అమ్మబడును

నెల్లూరులోని బజారులో భీమారాముడు వీధిలో వార్డు నెం. 13/633 రు ముఖమును 8 అంగుళముల పెద్దకిల్లు 6 అంతస్తుల భాగస్థులకు, అన్నివసతులు గలవు.

—వివరములకు—

P. Anthony, (Teacher)
St. Peters High School.
Nellore.

రేపల్లె ప్రిన్సిపల్ మున్సిఫ్ కోర్టులో

O. P. No. 1 of 1973

గుంటు వెంకట సుబ్బారెడ్డి ఎగైరా
—పిటీషనర్లు.

గుంటు వెంకటసుబ్బారెడ్డి-రెస్పాండెంటు.

— ప్రకటన —

ఈ నెంబరున పిటీషనర్లు తేదు గుంటు నరసింహారావు తండ్రి వెంకటేశ్వరయ్యని వర్తమానం వల్లూరుపల్లి లో ఆంధ్రబ్యాంకు వారివలన రావలసిన పిటీషను షెడ్యూలు దాలలో రూ. 6044-89 పైసలు అందుపై వడ్డీ రాబట్టుకొనుటకు సర్టిఫికేటు యిప్పించమని యీ నెంబరు పిటీషను దాఖలుచేసినందున అందుకు అభ్యంతరంగలవారు పైకోర్టువారి యెదుట 4-6-73 తేదీలు 10 గంటలకు హాజరై వారి అభ్యంతరాలు తెలపకోవలసినదిగా యిందు మూలముగా తెలియజేయడమైనది.

—నందం జగన్నాధరావు, అర్జీదారు.

ఫారెస్టు కంట్రాక్టర్ల సమ్మేళనతంగా నెల్లూరుకు వంటచెరకు రవాణాబంద్

వంటచెరకు దొరకక ప్రజల బాధలు

ఫారెస్టు డిపార్టుమెంటువారు (నెల్లూరు సౌత్) 30-4-73 తేదిన క్రొత్త నిబంధనలను పెట్టివుండుటవలన కాంట్రాక్టర్లు ఫారెస్టు వేలంలో పాల్గొనక, వారి యిబ్బందుల గురించి అసిస్టెంటు కన్జర్వేటరువారికి తెలుపుకొన్నారు. మరల ఆదే కార్యదర్శితో 16-5-73 తేదిన వేలంపాటలో పాల్గొనుటకు నిబంధన కంట్రాక్టర్లు సమ్మెచేసి పాటలో పాల్గొనలేదు. ఫలితకారణమువలన జిల్లాకు వంటచెరకురవాణా నిలిచిపోయింది. వంటచెరకుదొరకక ప్రజలు బాధపడుచున్నారు. ఫారెస్టు డిపార్టుమెంటుకు సంబంధించిన పైఅధికారులు తక్షణం చర్యతీసుకొని వ్యాపారులు వంటచెరకు సరఫరా చేయించవలసినదిగా ప్రార్థన.

ఇట్లు
నెల్లూరు ప్రజలు.

జమీన్‌రైతు

శ్రీ ప్రమాదీచ వైశాఖ బహుళ పాడ్యమి శుక్రవారం 18-5-73

దుర్భరం, దుస్సహం!

రోజు రోజుకూ, గంట గంటకూ పెరిగిపోతున్న నిత్యజీవనావశ్యక వస్తువుల ధరలతో సామాన్యుని జీవితం దుర్భరమైపోయింది; దుస్సహమైపోయింది. జీవితాలు అరుగక, చిక్కుతోడక, ప్రజలు తెగబడే పరిస్థితులు కూడా కల్పిస్తాయా అనే భయం పండేహోలు కలుగుతున్నాయి. ఒక వస్తువు ధర ఎక్కువ, ఒకటి తక్కువని చెప్పడానికి వీలులేకుండా వుంది. అన్ని వస్తువుల ధరలూ రోజు సీయానంలోనే వున్నాయి. బియ్యం, నూనె, పప్పులు – ఒక్కటేమిటి, అన్నీ మండిపోతున్నాయి. చక్కెర, సిమెంటు, ఇనుము తదితర వస్తువుల విషయం యిక్కడ వ్యాఖ్యానించడంలేదు; అవి లేకపోతే సామాన్యుడికి చింతలేదు. కనీస ప్రతిపూట అవసరమైన ఉప్పు పప్పు ధరలే అందోళన పరస్తున్నాయి. చింతపండు, నూనెలో ఎప్పుడు రూపాయలమ్మితే, ఇక తినేదేంది? బ్రతికేదేంది? ధరలు ఎంతగా పెంచినా ఈ ధరల పెరుగుదలను తట్టుకోగలుగుతారు ఉద్యోగులు? కూలీలు ఎంతగా పెంచితే తుక్తి గడుస్తుంది శ్రామికులకు? ఆదాయాలు ఎంతగా పెరిగితే మధ్యతరగతి వారు జీవించగలుగుతారు? ధరలు ఎంతగా పెంచుకుంటూపోయినా, కూలీలు ఎంతగా పెంచినా, ఆదాయాలు ఎంత పెరిగినా, ధరల పెరుగుదల శరవేగంతో వున్నంతవరకు, ప్రజలలో అశాంతి, ఆందోళన తప్పవు. పెంచే ఆదాయం ఎగ్గొట్టడానికి కూడా దాలుకోవ్యాపారులు ఎవరు మార్గం వీమిస్తారో ఆ వైపు అగ్రమ అన్వేషణలతో కొందరు తమ కర్తవ్యాలు మరచిపోతున్నారు. ఇక వ్యాపారులు ఎవరి లాభాలు వారు చూసుకుంటున్నారు. ఇక ప్రభుత్వం ఎంతసేపటికి విద్యుత్తు, గోధుమల విషయంలోనే శ్రద్ధవహిస్తున్నది వీటికి సంబంధించిన వ్యాపారాన్ని చేసి సరసమైన ధరకు ధాన్యాన్ని సేకరించి గబగబా సరఫరా చేయడం తనవల్ల కాదని; అసలు తను విధించిన గడార్డ్ అనుకరించాలి తేలేకన్నది. కిలో బియ్యం హైదరాబాదు వంటి నగరాలలో రెండున్నర రూపాయలు అమ్ముతున్నాయంటే వీటిని కొనాలి? ఇంకా వ్యాపారులను, ఆంధ్రా బియ్యాన్ని తెలంగాణాకు తరలించడం చూస్తూ; ఇంకోవైపు కడుపు నిండా కలోగంజో నోచుకోని వ్యక్తి ఎంతకాలం ఓర్చుకుంటాడో ఒకవైపు దోపిడి, ఇంకోవైపు దరిద్రమైతే ఎంతకాలం సహిస్తారు? వ్యధల కోపాగ్ని దావానలం కాకముందే, చేతిలో చిహ్నంది చేయడముందే మేలుకోవడం అవసరం. ప్రభుత్వం ఎంతసేపటికి బియ్యము, గోధుమల విషయంలోనే శ్రద్ధవహిస్తున్నది వీటికి సంబంధించిన వ్యాపారాన్ని చేసి సరసమైన ధరకు ధాన్యాన్ని సేకరించి గబగబా సరఫరా చేయడానిక

యావజ్జీవితం బ్రహ్మచారిగ గడపిన శ్రీ జయప్రకాష్!

"రామకృష్ణ పరమహంస ద్వారా శారదా దేవి బ్రహ్మచారిణిగా వుండిపోయింది- ప్రభావతీదేవి ద్వారా జయప్రకాశ్ బ్రహ్మచారిగా వుండిపోయినాడు." - ఆచార్య వినోబాభావే.

మనకెవ్వరికీ సాధారణంగా తెలియని ఈ రహస్యాన్ని వెల్లడించిన సర్వోదయ మహా యోధునికి మనం కృతజ్ఞులం.

పరమహంస పూర్వాశ్రమంలో గదాధరుడు, ఒక పూజారి. చిన్నతనంలోనే శారదను వివాహం పెండ్లాడెను. శారద కాపురానికి వచ్చేనాటికి గదాధరుడు మామూలు పూజారిగాక, పరమహంసయై పోయినాడు. శారదలో అమ్మవారియైన తన స్త్రీకి గల పూర్వాగమనము [illegible] లను సవివరంగా తెలిపి 'ఇక నీ యిష్టం సాధారణమైన సంసారిగా నన్ను మార్చదలచితే ఆ విధంగానే చేస్తాను. లేదా నేనుండే స్థానంలో సహచారిణిగా వుండాలని కోరితే నా కిష్టమే. నన్ను కిందకి దింపుతావో, నీవే పైకి వస్తావో - ఏదైనాసరే నీ అభిమతాన్ని నేను ఆదరిస్తాను' - అని యోగి పుంగవుడన్నాడు.

శారద ఆలోచించింది. పైకే వస్తానన్నది. వచ్చింది. కడకు శారదాదేవి దేవిం తల్లి - భావించి రామకృష్ణ పరమహంస తన మహాయోగంలో ఒక అధ్యాయాన్ని ఆరంభించాడు.

స్వరాజ్యపోరాటం గాంధీజీ ఆశ్రమంలో గడిపి బ్రహ్మచారిణిగా వుంటానని శపథం చేసింది ప్రభావతి. [illegible] వివాహం జరిగింది పెళ్ళైన తర్వాత ఈ సంగతి తెలిసింది. మానవ హృదయంగల, ఆమె అభీష్టాన్ని ఆదరించాడు. తానూ బ్రహ్మచారిగానే కాలం గడిపినాడు.

ఒక పురుషుడి అభీష్టాన్ని స్త్రీ, ఒక స్త్రీ అభీష్టాన్ని పురుషుడు ఈ విధంగా ఆదరించడం అపూర్వం.

దాంపత్యంలో అనుకూలంగా వుండి తనకూ ఇతరులకూ హాయిగా వుండేటట్లు వర్తించే వారిని మన మెచ్చుకుంటాము. అది మనదేశంలో అరుదు కాదు. అనుకూల దాంపత్యం అవశ్యం కామ-అలవాటు.

కాని దంపతులలో ఒకరికోసం ఒకరు ఇంతటి త్యాగాన్ని యావజ్జీవితం చేస్తూ నడవడం అసామాన్యం!

.   .   .

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎంపికపై వచ్చిన ఆక్షేపణలు, సమర్థనలు మన దేశంలో ప్రజాస్వామికం వున్నదని రుజువుచేసింది.

ఈ విషయమై వచ్చిన రెండు వ్యాఖ్యలే, తొందరపాటువి, వెల్లడైనవి. ఒకటి- Mainstream (మెయిన్ స్ట్రీమ్ 5 మే 1973, ఢిల్లీ కమ్యూనిస్టు ధోరణిని అనుకూలించే పత్రిక- కమ్యూనిస్టు ధోరణి, కమ్యూనిస్టు పార్టీనిగాక. విశేషంగా ఇది ప్రధానమంత్రిగాని, కొత్త కాంగ్రెస్ ప్రభుత్వాన్నిగాని సమర్థించదు) లో సంపాదకీయంగా వచ్చింది. రెండవది- 'స్వరాజ్య' లో (5 మే 1973, మద్రాస్, స్వతంత్ర పార్టీని సమర్థించే స్వతంత్ర వార పత్రిక) వచ్చింది- ఎడిటర్ కె. సంతానం పాడి అక్షరాలు కె. ఎస్. అనిసెట్టి వ్రాసిన వ్యాసం.

ఒకటి అమెరికా రాజ్యాంగ శాస్త్రవేత్తల వచనాల ఆధారంపై ప్రభుత్వ చర్యను సమర్థించింది. రెండవది స్పష్టంగా కంటికి బద్దలు కొట్టినట్టు ప్రభుత్వ చర్యను ఖండించింది. రెండింటిలోనూ దూషణలేదు- వివరణ వున్నది.

ఒక వాదప్రతివాదం చేస్తే ఈ మూడింటిలో రచనలుండవలెనని మా అభిమతం.

లోగడ మా అభిప్రాయాన్ని వివరించినట్టుగా ఇదివరకే తెల్పినాము సారాంశాన్ని పునః ఉద్ఘాటిస్తున్నాము. "సమయమిచ్చి, చర్చించి, చేయకపోవడం తప్పు. సిద్ధాంత

— తరువాయి 7 వ పేజీలో

★★ చండి జగన్నాథం ★★

ఉన్నాయి-

ప్రెస్ కౌన్సిల్ దృష్టికి తీసుకపోవడమొక్కటే మార్గం!

పాత్రికేయులూ మానవమాత్రులే. మానవ సహజమైన బలహీనతలు వారు అతీతులు కారు. అభిమాన దురభిమానాలు, రాగద్వేషాలు వారిలోనూ వుంటాయి. కాని కొంతవరకైనా వాటికి దూరంగా నిలవాలి, కొంతవరకైనా నిగ్రహించి అదుపులో పెట్టుకోలేనివారు, కొంతవరకైనా సమదృష్టి కలిగివుండలేనివారు ఏ సమస్యనైనా రెండు వైపులా కొంతవరకైనా చూడలేనివారు, పాత్రికేయుడుగా వుండడానికి అనర్హులవుతారు. పాత్రికేయులలో కూడా అనేక రకాలుంటారు. సంపాదకులు, రచయితలు, విలేఖరులవంటి తెగలుంటాయి. సంపాదకులు, రచయితలు అభిప్రాయాల వెలిబుచ్చేవారు వారు నిష్పాక్షిక దృష్టి కలిగినవారుగా వుండాలి; నిష్పాక్షికంగా లేదు, నిర్మొగమాటంగా, నిర్భయంగా అభిప్రాయాలు వెలిబుచ్చగలిగివుండాలి. కొంతవరకైనా అని ఎందుకంటున్నానంటే, పూర్తిగా ఆ విధంగా వుండడం సాధ్యంకాదు కాబట్టి, పరిసరాల ప్రభావానికి వారూ లోను కాక తప్పదు కాబట్టి కొంత మినహాయింపు ఇవ్వకతప్పదు. మినహాయింపనేది లేకుండా, సంపూర్ణ విశాలతవుంటే వారు మానవాతీతులే అవుతారు. ఆదర్శంగా చెప్పుకోడానికి తప్ప, ప్రత్యక్షంగా అటువంటివారుండడం అరుదు.

కాని విలేఖరులు అభిప్రాయాలు వెలిబుచ్చేవారు కాదు; వెలిబుచ్చవలసిన అవసరం లేదు. కొన్ని సంఘటనల్ని పరిస్థితులను పరిశీలించి, ఆ పరిశీలనా ఫలితాలను నివేదించవలసి వస్తుంది. ఒక సమస్యనుగాని, ఒక పరిస్థితినిగాని అవగాహన చేసుకోవడంలో, అంచనా వేసుకోవడంలో, పొరపాటు పడితే తప్ప, అతని రిపోర్టు పాక్షికంగా వుండే వీలులేదు; అపార్థం చేసుకోవడానికి అవకాశంలేదు. విలేఖరి అనేవాడు దూరంగా వుండాలి, పరిశీలకుడుగా వుండాలి, అన్నివిషయాలు గ్రహించగలిగిన వాడుగా వుండాలి, ఆవేశాలకు లోనుకాకుండా వుండాలి, యథార్థాన్ని వున్నదున్నట్టు వ్రాయగలిగి వుండాలి. అలాగనప్పుడు అతని వ్రాతకు విలువుండదు. అతను పనిచేసే పత్రికకూ గౌరవం వుండదు. 'హిందూ' వంటి పత్రికా వార్తలకు అంత నమ్మకం ఏర్పడిందన్నా; 'స్టేట్స్‌మన్ అండ్ నేషన్' (లండన్) వంటి పత్రికలకు అంతర్జాతీయ గౌరవం వున్నదన్నా- వార్తల నివేదనలో, అభిప్రాయాలు వెలిబుచ్చడంలో నిష్పాక్షికత, న్యాయదృష్టి వున్నందువల్లనే కాని; ఇతర కారణాలుకాదు. సర్క్యులేషన్ పత్రిక గౌరవానికి సూచికకాదు. విపరీతమైన సర్క్యులేషన్ వుండే పత్రికలలోకూడా కేవలమైన అభిప్రాయం వుండవచ్చు; తక్కువ సర్క్యులేషన్ వున్న పత్రికల అభిప్రాయాలకు విశేషమైన బలము, గౌరవము వుండవచ్చు. గంగగోవుపాలు గరిటెడైనా చాలన్నాడు వేమన; ఆ నీతి పత్రికలకూ వర్తిస్తుంది!

ఇంత ధర్మోపన్యాసం దంచుతున్న నీవు నిష్పాక్షికుడవేనయ్యా అని మీరడగవచ్చు. అడగాలికూడా. వార్తాపరంగా నిష్పాక్షికంగా, ద్వేషరహితంగా వుండాలని ఆసిధారావ్రతం చేస్తున్న పాత్రికేయుడు మీకు అనిమాత్రం చెప్పగలను. అభిప్రాయ ప్రకటనలో పాక్షికత-నిష్పాక్షికతలు పాఠకుల మనస్తత్వాన్నిబట్టి, దృష్టినిబట్టి వుంటుంది. [illegible] వెలిబుచ్చితే అభిప్రాయం అరోపించవచ్చు, అపార్థం చేసుకోవచ్చు. వివాదపడకుండా కనీసం అరదయిత దానిని గ్రాహ్యంగా కాదు. పాఠకులే రెండు విధ దృష్టికోణాలు గాని వచ్చినపుడు, ఆ దరిని మెచ్చుకుంటూ, వాచ్యం చేస్తే బ్రహ్మరే దికిరాదా సాధ్యంకాదు. వసరేశంలో పరిస్థితులు ఆ విధంగానే వున్నాయి. ఇప్పుడు విమర్శకు సరైన దృష్టితో తీసు చేయాలని నాకు రచయితకూ పుత్సాహం వుంటుంది, అని విశ్వాసం ఏర్పడుతుంది.

.   .   .

కాని పాత్రికేయుల్ని విమర్శ చేయడం సంతోషకరమైన విషయమేమీ కాదు. అయినా 'ఆంధ్రపత్రిక' నెల్లూరు విలేఖరి అప్రాచ్య వ్యవహారాన్ని పాఠకులకు చెప్పక తప్పడంలేదు. పాత్రికేయులు వుండే విలేఖరులంటారు; కాని అంత పక్షంగా, ఇంత అన్యాయంగా, ఇంత అంతగొంతుకోసుకునేవారు వ్యవహరించేవారుండరు. ఈయన నెల్లూరులో 'సీనియర్ మోస్ట్' విలేఖరి; సర్వీసులోనేకాక, వయస్సులో కూడా! చెప్పుకోడానికి సిగ్గుచేటుగా వుంటుంది!!

యథార్థవాది

పాత బింకలు, విద్రోహాలు ఎన్నో వున్నాయి; వాటిని వదిలేస్తాము. మొన్న బిన్న వార్తకోర్పింది పి.వి. నరసింహారావు బలం లేకుండా పోయింది కాబట్టి, అను వెంకటరెడ్డి వగైరాలు వేర్పాటువాదులుగా మారుటకు ఆలోచిస్తున్నారనేది ఆ వార్త సారాంశం. ఆ వెంకటరెడ్డిగారు దానిని ఖండించడానికి పత్రికా విలేఖరుల సమావేశం జరిపి, తనను వ్యక్తిగతంగా న్యూనతపరచుటకు, అప్రతిష్ఠ పాల్జేయుటకు ఇటువంటి దుష్ప్రచారం జరుగుతున్నదని, దీని వెనుక ఎవరున్నదీ తనకు తెలుసునని వెంకటరెడ్డిగారన్నారు. (వెంకటరెడ్డిగారి పత్రికాగోష్ఠి వివరంగా మరో పేజీలో ఇవ్వబడింది) కానీ నెల్లూరు విలేఖరికి సద్భావనుండదని, అందువల్ల ప్రతివార్త వక్రంగా వ్రాస్తున్నాడని, తన విషయం ఏదైనా వున్నపుడు తననడిగి ప్రకటించవలసిందని 'ఆంధ్రపత్రిక' అధిపతులను తాను కోరారని, అయినా ఈ అసత్యపు వార్త ప్రకటితమైనదని వెంకటరెడ్డిగారన్నారు.

వెంకటరెడ్డిగారి సమర్థింపుకు నేరిక విషయం వ్యాయడంలేదు. ఈనాడు వెంకటరెడ్డేకాదు, ఏ సమైక్యవాది వేర్పాటువాది కావలసిన అవసరంలేదు. అలా అయినందువల్ల పదవి భ్రష్టత్వం వదలదనేది వారికి తెలుసు. అట్లనే ఏ వేర్పాటువాదీ, బహిరంగంగా సమైక్యవాది కాలేడు. అలా అయితే గబ్బుపడతావని వారికి తెలుసు. వేర్పాటు కాంగ్రెసువాదులు మింగలేక కక్కలేక ఏ విధంగా వేగిపోతున్నది మనం చూస్తూనే వున్నాంకదా! సమైక్యత - వేర్పాటు విభేదం పోవడానికి కొంతకాలం పడుతుంది. అప్పటివరకు ఎవరి శిబిరంలో వారు వుంటారు. అదీగాక, సమైక్యవాదులుకూడా గుడ్డిగా సమైక్యతను కోరడంలేదు. ఆంధ్రుల హక్కులకు, అభిమానానికి భంగంరాకుండా సమైక్యతను కోరుతున్నారు. మొన్న అనం వెంకటరెడ్డి వగైరా కాంగ్రెస్ నాయకులు ప్రధానిని కలుసుకున్నపుడు వెంకటరెడ్డిగారు ఆ విషయాన్ని ఆమెకు స్పష్టంగా చెప్పారట.

—తరువాయి 7వ పేజీలో

సూళ్లూరుపేట క్లస్టర్ స్కీము

సూళ్లూరుపేట క్లస్టర్ స్కీము కింద సంబంధించి నాయుడుపేట మండలం ఫిర్కాలకు చెందిన పంచాయితీ అధ్యక్షుల, ముఖ్య రైతుల సమావేశాన్ని, గూడూరు సమితి ప్రెసిడెంటు శ్రీ సి. సి. ఆర్ గోపాలరెడ్డి 9 తేది నాయుడుపేటలో ఏర్పాటుచేశారు. డి డి ఓ. శ్రీ జి. రఘురాం స్కీమును వివరించారు. సహకార శాఖాధికారి శ్రీ కె. ఎన్. స్వామి విద్యుచ్ఛక్తి డివిజనల్ ఇంజనీరు శ్రీ వి. ఎన్ మూర్తి గారలు ప్రసంగించారు. ఎలక్ట్రిక్ కనెక్షన్ డిపాజిట్లకు, పంపుసెట్ల కొనుగోలుకు నాయుడుపేట భూమి తనఖా బ్యాంకు ఋణాలివ్వగలదని, ఆ అవకాశాన్ని వినియోగించుకొని, స్కీము పూర్తి ప్రయోజనాన్ని పొందవలసిందిగా అధికార్లు రైతులకు విజ్ఞప్తి చేశారు.

ఈ క్లస్టర్ స్కీముకు 43 లక్షల 48 వేలు ఖర్చవుతుందట. ఇందులో 20 శాతం, అంటే 8 లక్షల రూపాయలు వ్యవసాయదారులుగా ఇవ్వవలసివుంటుంది. ఇది సూళ్లూరుపేట తాలూకాలోని 61 గ్రామాలకు విస్తరిస్తుంది. ఇందులో సూళ్లూరుపేట సమితిలోని గ్రామాలు 37, గూడూరు సమితిలోని గ్రామాలు 14.

ఇంటర్నేషనల్ డెవలప్‌మెంట్ ఏజన్సీ ఆర్థిక సహాయంతో 8 బావులకు 100 ఫిల్టర్ పాయింట్లకు, 100 ఆయిల్ ఇంజన్లకు, 50 ఎలక్ట్రిక్ మోటార్లకు, 400 ఎకరాలభూమి అభివృద్ధికి అప్పులివ్వబడుతాయట. ఈ మొత్తం 8 లక్షల 67 వేలు. ఈ స్కీము 1974 ఆగస్టునాటికి పూర్తి కావాలట.

జిల్లాలో క్లస్టర్ స్కీము అమలు జరపబడుతున్న రెండవ తాలూకా సూళ్లూరుపేట. వెంకటగిరి ఈ స్కీము లాభాలను అనుభవిస్తున్నది. క్లస్టర్ స్కీము రాకడం అదృష్టమేకాని, విద్యుత్ కొరత వున్నంత వరకు దీని ప్రయోజనం పరిమితమే.

హెడ్మాస్టరుకు బెదరింపు!

నెల్లూరు తాలూకా చెన్నపల్లిపాళెం హైస్కూలు హెడ్మాస్టరు ప్రభుత్వ ఆదేశం ప్రకారం ఆదివారం రోజున స్కూలు పెట్టాడట; నలుగురు అసిస్టెంట్లు వుద్దేశ్యపూర్వకంగానే గైర్హాజరయ్యారట. వారి జీతం కట్ చేస్తానన్నాడట హెడ్మాస్టరు. అంతే, ఆ నలగురు హెడ్మాస్టరు రూములోకి ఒక్కుమ్మడిగావచ్చి తలుపులువేసి తంతామని బెదరించారట.

పల్లెలు

ఆదివారం స్కూలు పెట్టవచ్చునో, పెట్టకూడదో; అబ్సెంట్ అయినవారి జీతం కోతపెట్టవచ్చునో లేదో మాకు తెలియదు కాని, ఈ బెదరింపు మాత్రం తీవ్రంగా పరిగణించవలసినవిషయం. జి. వ. కా, డి. ఇ. ఓ, కాని ఏమిచేస్తారో చూడాలి!

కోవూరు మందుల వ్యాపారికి శిక్ష

లైసెన్సు లేకుండా మందులు స్టాకు చేసి అమ్మకమే కాకుండా, ఆ మందులు ఎక్కడనుండి తెచ్చింది వెల్లడించ నిరాకరించిన ఒక కోవూరు మందుల వ్యాపారిమీద కేసు పెట్టబడి కోర్టులేచేవరకు శిక్ష, వెయ్యి రూపాయల జరిమానా విధించబడింది, నెల్లూరు డ్రగ్సు ఇన్‌స్పెక్టరు శ్రీ ఎం. సూర్యనారాయణమూర్తి పట్టుకొని కేసు పెట్టాడట

మిట్టాత్మకూరు శిక్ష

మిట్టాత్మకూరుకు చెందిన పాపులూరు శేషయ్యను అతని తమ్ముడు దశరథరామయ్య హత్యచేశాడన్న నేరాన్ని పస్తు అడిషనల్ జిల్లా జడ్జి శ్రీ కె. రఘునాథ శాస్త్రి విచారించి, 9 తేదీ ముద్దాయికి నాలు గేళ్ళ కఠినశిక్ష విధించారు.

ముద్దాయి దశరథరామయ్య, హతుడు శేషయ్య వెంకటస్వామి కొడుకులు. దశరథరామయ్య సోమరి. జులాయిగా తిరిగేవాడట. నేరం జరగడానికి 20 రోజులు ముందు అతను రెండు బరెలు అమ్మేశాడట. గత సెప్టెంబర్ 4 తేదీ రాత్రి ఇంట్లో శేషయ్య అన్నం తింటుండగా దశరథరామయ్య వచ్చి ఇంట్లో అన్నం వండుకొంటుండగా. బరెల అమ్మకం విషయమై యిద్దరి మధ్య వాగ్వివాదాలు రేగాయి. దశరథరామయ్య ఊదరుగొట్టం తెచ్చి అన్న తలమీద బలంగా మోదాడట. మర్నాడు గూడూరు హాస్పిటల్లో చనిపోయాడు.

ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరపున అడిషనల్ పి. పి. శ్రీ రామకృష్ణ, ముద్దాయి పక్షంగా శ్రీ డి. సి. నారాయణరావు వాదించారు.

గూడూరు వార్తలు

గూడూరుతాలూకా ఎ.జి.ఓ సంఘానికి 2 తేది కొత్త కార్యవర్గం ఎన్నికైంది. శ్రీ ఎన్. మహాదేవయ్య అధ్యక్షుడు, శ్రీ బి. దామోదరదాస్ ఉపాధ్యక్షుడు, శ్రీ కె. ఎస్. ఆర్. ఆంజనేయులు కార్యదర్శి, శ్రీ ఎం. టి. కె. చౌదరి సహాయకార్యదర్శి, సి. వి. కృష్ణన్ కోశాధికారి

.   .   .

గూడూరు రోటరీ క్లబ్‌కు కొత్త అధ్యక్షుడుగా శ్రీ ఐ.ఎస్ రెడ్డి, ఉపాధ్యక్షుడుగా శ్రీ టి. డి. రెడ్డి, కార్యదర్శిగా శ్రీ వై. వి. నాయుడు, సహాయకార్యదర్శిగా శ్రీ పి. సనత్ కుమార్ రెడ్డి, కోశాధికారిగా శ్రీ కె. ఎస్. రెడ్డి ఎన్నికయ్యారు.

.   .   .

—తరువాయి 8వ పేజీలో

నెల్లూరు వాతావరణ విశేషాంశకుడు

ఉష్ణోగ్రత

గతవారం నెల్లూరు గరిష్ఠ ఉష్ణోగ్రత 109.1 డిగ్రీల ఫారిన్‌హీట్ అయితే, ఈవారం 110.1 డిగ్రీలకు చేరింది. గత శుక్రవారం మబ్బులేసి రెండు చినుకులు రాలి, చల్లగా వుంటే నవరపడి స్వాగతం చెప్పాం అది శీతలం భ్రమే అయింది ఎండ సెగలక్కక్కుతున్నది; వాంఝామిగాలి హోరున వీస్తున్నది వొంట్లోని సీసు యింటిపోతున్నది శరీరాలు బెరడులైపోతున్నాయి. తాపంతో తన్నుకులాడుతున్నారు జనం. పిల్లలస్థితి మరీ దయనీయంగావుంది. ఈవారమంతాకూడా మబ్బులేస్తున్నది, వుష్ణవర్షంలా చెలగుచినుకులు రాలుతున్నాయి; నీసి పాతిక పదుల వర్షంకూడా లేదు. వానదేముడు కరుణించందే బ్రతుకలేం!

ఈవారం గరిష్ఠ, కనిష్ఠ ఉష్ణోగ్రతలను దిగువ ఇస్తున్నాము ఫ్యారెన్‌హీట్‌లోని అంకెలు ఫారిన్‌హీట్ అని గమనించాలి–

తేది	గరిష్ఠ ఉష్ణోగ్రత	కనిష్ఠ ఉష్ణోగ్రత
12	42.8 సెం. గ్రే. (109.1)	29.0 సెం. గ్రే. (84.2)
13	43.1 ,, (109.6)	30.0 ,, (86.0)
14	42.8 ,, (109.0)	30.0 ,, (86.0)
15	42.3 ,, (108.1)	30.5 ,, (86.9)
16	43.4 ,, (110.1)	29.8 ,, (85.6)
17	43.4 ,, (110.1)	30.4 ,, (86.7)

గమనించదగిన ఒక విశేషం – ఢిల్లీలోని వరుస ఉష్ణోగ్రతకంటే మన రాత్రి వుష్ణోగ్రత ఒకటిన్నర రెట్లు ఎక్కువ!

కాల్పులు : విచారణ

ఈనెల 2 తేది గాంధీ విగ్రహంవద్ద, గూడ్సుషెడ్డువద్ద జరిగిన పోలీస్ కాల్పులకు సంబంధించి 24, 25 తేదుల లో డి.ఆర్ ఓ, అసిస్టెంట్ కల్లా మేజిస్ట్రేట్‌చే విచారణ జరపబడుతుందనీ, సాక్ష్యమిచ్చ దలచుకున్నవారు శనివారం మధ్యాహ్నం 2 చ్చు ని కి ఆర్ ఓ. శ్రీ హెచ్. కె. బాబు వ్యక్తపరుస్తున్నారు.

ఆర్డీవో వీ. సి విగ్రహంవద్ద జరిగిన కాల్పులనుగూర్చి కలెక్టరు-కిల్లా మేజిస్ట్రేటు అయిన శ్రీ కె ఓబయ్య వేరుగా విచారణ జరుపుతున్నారు; అది ఇంకా పూర్తికాలేదు.

కాల్పులు : ఖండన

ఉపక్షణారహితమైన కాల్పులకు, దాపులకు కారకులైన సి. ఆర్. పి. తో కూడా వుండివాడ కలెక్టరు తదితరులవిన్యాసాధికారులు. హంతకుణ్ణి న్యాయనిర్ణేత నిమ్మనశం అక్షరహితం. మతి వున్న మనిషి ఎవరూ 24, 25 తేదులలో జరుగబోయే విచారణలో పాల్గొంటారని మేమనుకోము. అమాయకులపై జరిగిన కాల్పుల యథార్థాన్ని తెలుసుకునేవుద్దేశ్యం వ్రజుక్యాంబుజే, కడకులోవరె న్యాయ విచారణ జరపమనండి– అంటున్నారు ప్రజ ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్, జిల్లా నాయకులు జి. సి. కొండయ్య, సోమిరెడ్డి రాజగోపాలరెడ్డిగారలు, అంటగా!

నేరస్థులు ప్రజలమధ్య నిలిచి కమనేరాలు చేస్తుకునేరోజు వస్తుంది– అని కూడా అంటున్నారు వీరు. నిజం! అన్ని నేరాలకు, అందరు వక్తలకు వర్తిస్తుందీ ఈ ధర్మసూత్రం!

ఎలక్ట్రిసిటీ బిల్లులు

నవంబరు మొదలు మార్చివరకు జరిగే మూడు బిల్లులు ఒక్కసారి కట్టి చదువరి కరుకొంటున్న దివ్యశ్లోకాలు మాడు నెలసరి వాయిదాలలో చెల్లించే సౌకర్యం కల్పించామని శ్రీ శరీఫ్ ప్రకటించారు ఆ వుత్తర్వులు ఆయిక్కడకు రావేదట. డిస్ కనెక్షన్లు ఆ నత్తకర్వాత వస్తాయేమో!

ఐ. సి ఎస్. అధ్యయనానికి అర్హుడుకూడా కాని నత్త దర్జా గడుపుతాయా? ఎస్. ఇ. రైనా కొనుకొని, విద్యుత్ వినియోగదార్లకు ఉచిత సలహా ర్యంల్పించడం అవసరం

పోలీస్ కళ్ళముందు దారుణ హత్య!

13 తేదీ ఉదయం ఎనిమిది గంటలప్పుడు నెల్లూరు తాలూకా ఇమేపల్లిలో యం మాల అంకయ్య పురపు రామకోటయ్య గారు (35) ను వేట్టకత్తులతోను దారుణంగా హత్యగావించివేశారు; ఉప్పు మస్తానయ్య, ఉప్పు సుబ్బయ్య అనువిద్దరు బలమైన గాయాలతో నెల్లూరు పెద్దాస్పత్రిలో చేర్పులు చికిత్స పొందుతున్నారని తెలుస్తున్నది.

చెర్లో తుంగ కోసన్నవారిని వారింపబోగా కాపుకాచుగారు ఇద్దర్ని వెంటబెట్టి కొని చెరువు పడ్డకు పోయారట. అదే గ్యారంటీలైన వేట్టకత్తులతో కొందరు బలిశులు, గొడ్డళ్ళతో పరగెత్తుకొంటూవచ్చి అతన్ని చంపి, తక్షణం ఇద్దరు శీఘ్రంగా కొట్టిపోయారట హత్య జరిగిన తోట ఒక బలిశకూడా వదలిపోయారట

హత్యకంటే దారుణమైన విషయం– ఇంతటి ఘోరం పోలీసువారి కళ్లెదుట జరగడం! విచారణ దాలో అవుర్లో ఒక అంగడికి వెళ్ళారట పం పోలీస్ రక్షణగా వున్నదట అంగడి యజమాని, మరి కొందరు పోలీస్ వద్దనుపోయి తుంగ కోతకు లిద్దుతున్నారని చెప్పగా వారితో ఇద్దరు కానిస్టేబిల్స్ బయలుదేరారట దారిలో ఇంకొందరు బలిశలు, గొడ్డళ్లతో కలసుకొని, పరుగెత్తుకుపోయి రామటింగుణ్ణి హత్యచేశారట. ఆ చేటవంకా పోలీస్ కళ్ళముందే జరిగిందంటోవాలికాబట్టా, యిద్దరు చచ్చుపోలీస్ కానిస్టేబిల్స్ ఆ ప్రదేశంలో పిచ్చి యగలగగలరా చెది! ఇంతకూ హంతకుల నైనా పట్టుకోగలిగిందో లేదో ఆ పోలీస్!

నెల్లూరు హత్య

నెల్లూరు శెట్టిగుంటకోర్డులో జరిగిన హత్య హంతకుడు కోర్టులో హాజరుకు ఎప్పుడో బలాత్కారం చేశాడట. హంతకుడు, 18 తేదీ కట్టెదుట్టి గద్దకమపిందడట; హంతకుడు ఒక డ్రైవర్‌ప్రతిని కొని తలపిండి బాదాడట. ఉదయం 9 గంటలకు ఆ గిశే, సాయంత్రం 4-8 గంటకు ఆసుపత్రిలో మరణించాడట

హతునిపేరు మునయ్య; 32 సంవత్సరాల వయస్సు; బలిగురు విద్యలకుడి. కొంతకాలంగా పేర్కొనదుకున్న వాని పేరు మస్తానయ్య. ఎక్కడులేని జరగలేదట!

ఈ రోజుల్లో నిత్యవస్తువుల కంటే ప్రాణమే చీపు వుంటుంది!

దిగ్భ్రమగొలిపే వార్త

మొన్న కనుమరోజు గుంటూరులో ఒక అధికారి– అవును, పెద్ద అధికారినట– క్రాగి డైమండ్ దబ్బా బాదం అడాడట బహిరంగంగానే అడాడట. అక్కడ జరిగిన సంభాషణను రికార్డుచేయడానికి సమయానికి షేవింగ్‌కార్డర్ లేకుండా పోయిందే అని ఒకవ్యక్తి అతిబిక్షుకంతో అతనికి గగ్గోలుగా చెప్పడుతున్నాడట.

ఈ వార్త ఎవరినైనా దిగ్భ్రమ గొలిపి తీరుతుంది. ఇటువంటివారు అధికారిగా వుండటకు అసలు తగరు.

గ్రామోద్యోగులు

నెల్లూరు జిల్లా గ్రామోద్యోగుల సంఘానికి శ్రీ దేవళ్ళ దశరథరామిరెడ్డి అధ్యక్షుడుగా, శ్రీ ఎం. సుబ్బరామయ్య కార్యదర్శిగా ఎన్నుకోబడినారు.

చేనేత రాయబారం

జిల్లా చేనేత ఎగుమతి ఉత్పత్తికార్ఖానంమూహ్యక్షుడు శ్రీ పేరిశెట్టి అంకశేషయ్య సెక్రెటరీ జిల్లా వెంకయ్యగారలు ఎం.ఎల్.సి శ్రీ వై. సి. రంగారెడ్డి నాయకత్వాన 7 తేది ఉద్యోగ శ్రీ వి. కె. రావు, చేనేత మగ్గాల డైరెక్టరును హైదరాబాదులో కలసుకొని, చేనేత కార్మికుల కాధలను విన్నవించి నిర్దిష్టాలు మార్చడగా, ప్రిఫ్రెల్‌కు 200 చేతనూలు నెల్లూరు డిపోకు వంపునట్లు వాగ్దానం చేశారు.



డాక్టరు సుందరరామిరెడ్డి మరణం

డాక్టర్ గడ్డం సుందరరామిరెడ్డి మరణించారంటే, అందరికీ ఆశ్చర్యమే. అంత ఆరోగ్యంగా, చలాకీగా, మనిషిని మనిషిని మంచి దినచర్యలో ఆయన. ఎందరికో ఎందరెందరో సాయపడ్డారు; తనకోసం ఏమీ ఆశించకుండా ఎన్నో ఉపకారాలు చేశారు. ఆయన వయస్సు 64. కానీ యువకుల వీర్యంలోవు పటిమను, ఉడుకు రక్తవేడిని, అందమును, అజానుబాహుత్వమును, మిత్ర-వృందమిత్రత్వమును, పరోపకారసహాయ్యమును అయన వ్యక్తిత్వ విశిష్టతలు ఎప్పుడూ శ్లాఘనీయమైనవే. వీటన్నిటికన్నా ఆయన ధైర్యం, నిర్భయత్వం, నిర్దాక్షిణ్యం ఎవరూ మరువలేనివి. ఆయన ఎవరినీ లెక్కచేసేవారు కాదు. ఎవరినీ లక్ష్యపెట్టేవారు కాదు. ఎవరినీ ఖాతరుచేసేవారు కాదు. ఎవరినీ ఖాతరుచేసేవారు కాదు. ఎవరినీ ఖాతరుచేస

'సరస' ముగింపుసభ



గత 24 తేదినుండి తిప్పా జావారి కళ్యాణ సదన్‌లో 'సరస' నిర్వహించిన సాహితీసప్తాహం 30 తేది ముగిసు సభలో సమాజం యదార్ధంపై ప్రసంగించిన శ్రీ కోట సుబ్రహ్మణ్యశాస్త్రి, సప్తాహ సమీక్షకుడు శ్రీ ఆర్. సుబ్బారెడ్డి, రామయపై ఉపన్యసించిన శ్రీ మోనా.
వెనుక నిలున్న వారు 'సరస' నిర్వాహకులు. కె. వి. రమణయ్య, ఎ. వెంకట్రామయ్య, వి. విశ్వనాథం, పి. ఎం. గోపాలాచారి, వి. శివస్వామి, యు. సుబ్రహ్మణ్యం, వి. శివప్రసాద్, ఎం. రాజశేఖరం

సాహిత్యసభలు

పోతన జయంతి

7 తేది సాయంకాలం రేబాల పట్టాభిరామిరెడ్డి వసంతమందిరంలో వర్ధమాన సమాజ రుజమాన్యంలో పోతన జయంతి జరిగింది. సభకు అధ్యక్షత వహించిన శ్రీ పుచ్చా రామమూర్తి- పోతనను అందరు కవుల వలె చూడకూడదు; ఆయన కవిత్వం భక్తిరసపూరితమైనది గనుక, ఆయన దృష్టి కవిత్వంకంటే భక్తిభావం మీదనే ఎక్కువగా లగ్నమైంది గనుక; సాధారణ ప్రమాణాలతో, కొలమానాలతో పోతనను కొలవకూడదని అన్నారు విమర్శలకతీతమైంది పోతన కవిత్వం- అన్నారు.

హోలెకో సంగీతవింకలు చేస్తున్న త్యాగరాజ శిష్యవ శ్రీ పండితారాధ్యుల సాంబమూర్తి పోతనగూర్చి సదీర్ఘంగా ఉపన్యసించారు; భాగవత పద్యాలు చెవికింపుగా పాడి సాహిత్యోపన్యాసంతో హరికథా కాలక్షేపాన్ని జోడించారు; పండితులకు తీసిపోనివిధంగా పోతనను గూర్చి ప్రసంగించారు.

పోతన సంస్కృతంలో ఉత్తీర్ణులైనట్టున్నారు శ్రీ దీపాల పిచ్చయ్యశాస్త్రి అమూలితంగా చక్కని వ్యాస గంథేగారు; పోతనలో వ్యాకరణఛందోదోషాలున్నట్టి పద్యాలను సవరించడం అనుకోవడం మహా నేరమని అన్నారు.

స్వర్గీయ అకిలి మల్లికార్జునయ్యగారి కీర్తి సహాయంతో శ్రీ సాంబమూర్తిగారు నూటపదహార్లతో సత్కరింపబడ్డారు వర్ధమాన సమాజ సహాయకార్యదర్శి శ్రీ ఎం. రామచంద్ర ప్రసాద్ వందనసమర్పణ చేశారు.

గూర్చి నిరర్గళంగా, సరళసుందరంగా, పద్యాలను ఉల్లేఖిస్తూ ఉపన్యసించారు. ప్రౌఢమైన బంధంకలిగి ప్రబంధము; అలంకారికమైన శబ్దరచనగల్గి అష్టాదశవర్ణనలతో, శృంగారరసప్రధానమై ప్రబంధం సాగుతుందని ప్రబంధాల్లన్నిటిలోనూ 'వసుచరిత్ర' తలమానికమని ఉగ్గడిస్తూ రామరాజభూషణుని అసాధారణ మేధాసంపత్తికి మూలంగా తెలుగు సాహిత్యనందనోద్యానంలో వసుచరిత్ర ప్రబంధపారిజాత మహావృక్షం పుట్టిందని అభివర్ణించారు. భాగవతంలోని ఉపరిచర వసువృత్తాంతం చాలా సంగ్రహం; అది తీసికొని భట్టుమూర్తి సుమనోవనోరంజకంగా అత్యద్భుత పరిమతో ఈ గ్రంథాన్ని రూపొందించారని ఉదాహరణపూర్వకంగా ఉద్ఘాటించారు. భట్టుమూర్తి సంగీత, వైద్య జ్యోతిష శాస్త్రాది నానా శాస్త్ర విషయాల్లో మహాపండితుడని; అతని పాండిత్యం పక్కదెక్కడ, కట్టా ప్రస్ఫుటమైందీ నిదర్శనపూర్వకంగా ప్రదర్శించారు. పండితులకు కూడా దుర్గమమైన ఆ కావ్యంలోని అనేకానేక చమత్కారాలను అరటిపండు వొల్చి చేతిలో పెట్టినట్లు చేశారు.

సమ్మేళనాధ్యక్షుడు డాక్టరు సి. ఆర్. రెడ్డి అవధానిగార్ని నూటపదహార్లతో సత్కరించారు.

కవి సన్మానం

'రమణీయ రామాయణ' కావ్యావిష్కరణ తర్వాత కవి శ్రీ దుగ్గిశెట్టి వేంకట రమణయ్యను సన్మానాలు, శాలువ ఖండులు వగైరాలు అమ్మిరి మనూరకొన్నట్టున్నారు.

4 తేది పాండురంగ అష్టాన సమాజంలో కొందరు 'సారస్వతాభిమానులు' రమణయ్యగార్ని సన్మానించారు. సర్వోదయ కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ వి. మాధవరావు అధ్యక్షతన సభలో శ్రీ పొలారు హాస్యజానకిరామశర్మ, శ్రీ మోచర్ల రామకృష్ణయ్య శ్రీ అక్కా వెంకటేశ్వరుడు, శ్రీ మోనా వగైరాలు రమణయ్య కవితా విశేషాలను ఉగ్గడించారు.

గూడూరులో వసుచరిత్ర

అప్పుడప్పుడే సాహిత్య పౌరభాలను అలముకొంటున్న గూడూరు సంస్కృతి సమ్మేళనం 30 తేది ఆంధ్ర మహిళా మండలిలో చక్కని వడువులోచిట వర్ధిండింది. డాక్టరు దివాకర్ల వెంకటావధానిచే 'వసుచరిత్ర' పై మంచి ప్రసంగం ఏర్పాటుచేసింది. సాహితీప్రియుడైన గూడూరు ఫస్టుక్లాస్ మేజిస్ట్రేట్ శ్రీ జె. వి. రామమోహనరావు సభకు అధ్యక్షత వహించారు.

అవధానిగారు దాదాపు రెండుగంటల సేపు రామరాజభూషణకవి చాతుర్యతను

హైదరాబాదు లేఖ

(మొదటిపేజీ తరువాత)

వి శృంఖలంగా నడుపుతూ పదవులు వుర్ పాలాలో తెలియవాడానన ఈ దేకంతో, ఉద్వేగంతో మాటాడినప్పుడు కూడా దారితప్పే రకం కాదాయన.

అందుకనే, అరుమాసాల కింద సిట్టిరెడ్డి హాస్టలు జూబీవుత్సవాల్లో ఆ వనవెహ్యారు- ఆంధ్రులకు రాష్ట్రం వస్తే ప్రత్యేక తెలంగాణా దానంతటదే వస్తుంది; వారికి ప్రత్యేక రాష్ట్రం రావాలని మనం కోరుకుంటాం- అని అనాడాయన ప్రకటన చేశాడు. ప్రత్యేకరాష్ట్రం కావాలని అన్నా ఆయన కాంగ్రెసునుండి విడిపోతామని ఏనాడూ బెదిరించలేదు; ఇందిరాగాంధి నాయకత్వాన్ని కాదనలేదు. అందుకే తెలంగాణా వారి హక్కుల సంరక్షణకు ఆమే శ్రీరామరక్ష అయింది.

రెండోవైపున ఆంధ్రకాంగ్రెసు వేర్పాటు నాయకుడు శ్రీ బి. వి. సుబ్బారెడ్డి చేసిన 'అతిక్రమణ' లు' (అంటే పెద్ద పెద్ద క్రమశిక్షణా ఉల్లంఘనలు) తెలుగుదేశమంతటనేమిటి, భారతదేశమంతటా మార్మోగిపోయాయి. చివరికి 'కడప పోలీసు కాల్పుల్లో చచ్చిపోయినంతటి తీరువున్నపోయానే' అనేదికూడా దిగంతములకు పాకిందికదా!

అందుచేతనే – ఆయనగానాడు రాని అమరత్వం యీనాడాయన నాయకత్వానికి సంభవించింది. ఆంధ్ర కాంగ్రెసువాదుల్లో ఆయన ఏకాకి అయ్యాడు. వేర్పాటువాద పద్మవ్యూహంలో దూరగలిగాడుగాని బయటపడటం ఆయన చేతకాలేదు. ఆంధ్ర కాంగ్రెసు వేర్పాటువాదుల్లో సంజీవరెడ్డి మనుషులు బి. వి. నాయకత్వంలో ఇలా కొనసాగితే రాజకీయంగా ఆత్మహత్యాసదృశం కాగలదని తెలుసుకున్నది పి. వి. పైతీర్మాన గాలింపు మళ్లించడానికి చేశారు. విశ్రాంతి చేసిన తీర్మానమంటున్నా, అది ఆమోదం పొందినప్పుడు 20, 30 మంది కూడా ఎక్కువలేరు.

వేరేపార్టీ అక్కరలేదని తీర్మానం చేయించాక సమావేశ దర్బార్లో బ్రహ్మానందరెడ్డి అనుచరులకు ఆసక్తి పోయింది. మిగతాతీర్మానాలు ఏమిచేసుకున్నా వాళ్ళు పట్టించుకోలేదు. సభ ప్రారంభమైన మూడ్నాలుగు గంటల తర్వాత వేడి తగ్గిపోయింది.

అంటే ఆంధ్ర కాంగ్రెసు వేర్పాటువాదుల హైదరాబాదు సమావేశం నాయకుడు బి. వి. కి మంగళహారతి పట్టేసిందన్నమాట! అంతే తప్ప ఉద్యమాన్ని చెప్పేసినట్టు కాదు. కథను డిసెంబరు 17 తేది విజయవాడ సమావేశంనాటి పరిస్థితులకు తీసుకువెళ్ళింది. అందుకనే డాక్టర్ చెన్నారెడ్డికో 'సమష్టికృషి' కి అంకురార్పణ జరిగింది. అంటే చెన్నారెడ్డి నాయకత్వాన ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర ఉద్యమం జరిపి, వీ. వి. ద్వారా ప్రత్యేక తెలంగాణా సాధించుకోవాలనే కృషి మధ్యన, అమాంతంగా వారందరికీ సమైక్యవాదం పు దశమే మంచిదంటోదినా తోచవచ్చు సదభిప్రాయం మాత్రం బి. వి. నాయకత్వ త్యాగం! రాష్ట్ర సమైక్యతకోసం ఇంకెన్ని త్యాగాలు జరగాలో!

ఈలోగా రాష్ట్రపతిపాలన పేరుతో ఠకీన్ రాజ్యం సాగిపోతుంది. ఆయన చేస్తున్నది కొత్త సమస్యలను పరిష్కరించడం. దల్లగా ఆయనకూడా సమావేశాలు జరిపి, సమర్థించాలని చూస్తున్నట్టున్నాడు. రెండు ప్రాంతాల ఉద్యోగసంఘాలు కర్తవ్య నిర్వహణలో తొపిరాడకుండా పనిచేయాలని కోరుకుంటున్నారు. ఉద్యోగసంఘ నాయకులు రాజకీయ నాయకులను మించిపోయారు ఎవ్వరు ఎవరి హోదా పొందాలి, ఎవరిపైకి ఎవరిని ఉసిగొల్పాలి అనేది వారికి వెన్నతో పెట్టిన విద్య.

పి. వి. రాజాగారు చెప్పినట్లు ప్రతిసారి ప్రాంతీయ ఉద్యమానికి పునాది సిబ్బంది సంఘాలే! వారి సమస్యలు తీరిపోతే, వారు వీలైతే రాష్ట్ర సమైక్యత పట్ల తమ విర్వుద్ధి. 16 సంవత్సరాలనుండి పేరుకొనిపోయిన ఈ సమస్యను శస్త్రచికిత్సచేసి సూనా పరిష్కరిస్తే ఠకీన్ పాలన ప్రయోజనకారి అనిపించుకుంటుంది. కానీ ఆ ప్రయత్నాలు ఏమైనా జరుగుతున్నాయని దాఖలాలేవు లేవు. ఠకీన్ పాలనలో అధికారుల దరి నోళ్ళు మూగపోయాయి, అనధికార ప్రముఖులు లేరుగా- వారు ఏమిచెప్పినా సాగదానికి?

పంచాంగం

వైశాఖమాసం

మే 18 తేది మొదలు జూన్ 1 తేది వరకు వైశాఖ అసితపక్షం.

వర్షఘుట్టం

ఈ వైశాఖ కృష్ణపక్షం కొంతవరకు అకాల వంపు వర్షములు జలాశయ ప్రవాహం. భూమియందు కృషి సఫలార్థ సమీపితమై ఆమావాస్య ప్రాంతమున స్వాతాశుల వర్షము కురియగలదు. గాలి దుమారకూడా యుండును.

రోహిణికార్తె

మే 24 తేది తెల్లవారజామున 4 33 గంటలకు రోహిణికార్తె ప్రవేశం. ఈ కార్తె వర్షం లేక బల్లబడును.

మేనెల తిథులు

19 శని	విదియ	మ 12 58 గం.వ.	
20 ఆది	తదియ	మ 2 40	,,
		పూర్ణతిథి	
21 సోమ	చవితి	సా 4 24	,,
22 మంగళ	పంచమి	సా 5-56	,,
23 బుధ	షష్ఠి	రా 7-11	,,
24 గురు	సప్తమి	రా 8-05	,,
25 శుక్ర	అష్టమి	రా 8-32	,,

—నిమ్మగడ్డ వేంకటేశ్వరశాస్త్రి

For Sale

Allwyn Prest Cold Refrigirator with Nelco Voltage Stabilizer, in working condition. Price around Rs. 1800/- (Rupees eighteen hundred) please contact between 9 a.m.&6p m.

KRISHNA INDUSTRIES
Navalak Gardens,
Nellore 2.
Phone: 809.

నేషనల్ సీడ్సు కార్పొరేషను లిమిటెడ్

(భారతప్రభుత్వ యాజమాన్య సంస్థ)

నవాబుపేట - నెల్లూరు-2

రైతుసోదరులకు మా విజ్ఞప్తి

మాచేతను, మరియు రాష్ట్ర వ్యవసాయశాఖవారిచేతను, ఎంచబడి, ఆమోదించబడిన సంకర జొన్న రకములు HB 1, HB 3 మరియు HB 4 రైన తెలుపబడిన మా ఆఫీసులోను మరియు మా అనుమతిపొందిన మా డీలర్లవద్ద, కార్పొరేషను- విచే నిర్ణయింపబడిన ధరకు అనగా కిలో 1-8 రూ. 8 చొంతున 8 కిలోల సంచులలో దొరకను అని తెలియపరుస్తున్నాము.

సజ్జపైరు కాలానికి సమయముగానూ వాతావరణములోని మార్పులను బట్టిగాని, నేలలోని క్రిమికీటకముల వలనగాని వచ్చుచున్న వెర్రితెను ప్రమాదకరమైనది. కేవలము ఈ వాధి వితనములద్వారానే వచ్చుననే భావించుట నిరాధారమైనది. దీని నివారించు విధానములు ఇంతవరకు అతమిద్ధముగా తెలియనందువలన ఈ వ్యాధిని నివారించుట కష్టసాధ్యముగానున్నది. సజ్జపంటకు అనువైన అనేక ప్రాంతములలో ప్రారంభమగును. ఆ ఎరువులో పైరుకు వ్యాధులు కీటకములు ఎక్కువ వ్యాపించవు. దీనిని రైతులు ముఖ్యముగా గమనించవలసినది. మరియు మాయుద్దేశము ననుసరించి ధనేటలో జింక్ లోపము వలన ఈ వ్యాధి ఎరోగశక్తి నశ్చిలో తగ్గుచున్నట్లు భావించుచున్నాము దీనికి జింక్ సల్ఫేట్ యకరమునకు 25 కిలోల వంతున ఎరువులతోపాటు దుక్కిలోవేయుట. మరియు జింక్ వేస్తూగల ఫంగిసైడ్సును పైరుపై నాలుగైదువారాల వ్యవధిలో చల్లుటవలన కొంతవరకు అభివృద్ధి కావచ్చును. ఇది అన్నియు తెగుల నగులక పూర్వమే చేయుట మంచిదిగా తోచుచున్నది

సకాలములో మాచేతను, మరియు రాష్ట్ర వ్యవసాయశాఖవారిచేతను మొలక పరీక్షింపబడిన విత్తనములనే, మేము మరియు మా అనుమతిపొందిన డీలర్లచేత విక్రయించబడును కావున మాచే పరిసంవత్సరముల వితనోత్పత్తి అనుభవముతో తయారుచేయబడిన విత్తనములను ఉపయోగించి, దేశ ఆదిగాహారోత్పత్తిసాధనకు ఇతోధికముగా కృషిచేయవలసినదిగా మిమ్ము కోరుచున్నాము.

గమనిక:- మావద్ద మరియు మా డీలర్లవద్ద సజ్జరకముల వరి, జొన్న, మొక్కజొన్న మరియు కూరగాయల విత్తనము కూడా దొరకును. నకిలీ విత్తనములనకొని మోసపోవద్దు పంటకాలమును వృధా చేసుకోవద్దు.

ఇట్లు,
ఆఫీసర్ ఇంచార్జి.

WANTED

★ ★ ★

A Secondary Grade Trained Teacher for Thakkar Bapa Gurukulam, Chillakur, near Gudur, from July 1973. Yanadi Candidates will be preferred. Other things being equal. Full particulars, regarding: qualification, experience, with testimonials may be sent to Mr. S. R. Venkataraman, Secretary, Servants of India Society, Madras 14.

—S. R. Venkataraman,
Secretary.

పుకటన

నెల్లూరుటవుళ వాస్తవ్యుడు పుడిన లేకు చక్రవర్తుల మృత్యుంజయం రిమారుడు దాశరథి వెంకటసుబ్రహ్మణ్యం మూలముగా యావన్మందికిని తెలియజేయుట పేనుగా:

మాతృశ్రీ రాళ్ళపల్లి మృత్యుంజయం గారు తనకాయ్యును నాశ్రీయును అగు కాల్యమును, నమ్ము. నవమ గ్గురు కుమారైలనున్నూ వరలి 1964 సంవత్సరములో చనిపోయినారు. అయన రెవిన్యూ డిపార్ట్‌మెంటులో వెల 1-9 15 రూపాయల జీత లో గుమాస్తాగాచేరి నల 1-8 రూ. 100 జీ ముహిద రిటైరుఅయియుండినాడు అనగనకు ఎన్ని స్థాయిత అస్తియును ఎవ్వరిను వుంచనిలేదు. మా పిత్రార్జితవు అస్తిని ఒకరోట అమ్మి వేరియొక రోట కొనుగోలుచేయుచూ వచ్చినాడు. అట్లు వచ్చుచున్న స్వల్పఆదాయముతో కుటుంబపోషణకుకూడా చాలినదిలేదు. సైదిశముగా అనగన మాపిత్రార్జితవు అస్తిని అమ్మి నెల్లూరుటవుళ వాయగమూరిగారి పిలో వార్డు నెం. 13 డోర్ నెం. 180; 180-ఎ గల ఇండ్లను కొనుగోలు చేసియుండినారు మేమందరమున్నూ టాయింటు ఫ్యామిలీకుటుంబ వుటు నమమైనవుగా వుచినందుకు సదరు ఇండ్లలో నాతను, అయన న్నూడ టాయింటు వాక్కుగలిపి వుటూవుండగా అనగచని పోయినాడు. నాత అయన ఆస్తి పత్రకము లేనకొన్నారిదు అట్లుండగా అయన వ్యాధిగ్రస్తుడయివున్న సమయములో మాతల్లి కొనల్యమ్మ మా తండ్రిని ఒత్తిచేసి అయచేత బలవంతముగా ఒక సెటిల్‌మెంటు పత్రము సదరు ఇండ్లకు వ్రాయించుకొన్నట్లు తెలిసినది. అట్లు సెటిల్‌మెంటు ద్వారయించియమటకు అయనకు ఏలాటి హక్కును వుచినది లేదు. అట్టి సెటిల్‌మెంటు ఒప్పంద వాస్తవ మైనవృత్తికి చెల్లనేరదు ఇటీవల నాకను మాతల్లిగారిని జీవంతైన మన స్పర్థలు కలిగినందువలన వారు అపకారము చేయవలెనని ఉద్దేశ్యముతో అమె సదరు యిండ్లలోనుయ్ తనకు మక్కువగనట్లు నటించుచూ వాటిని ఇతరులకు అమ్మి వేయుటకూ ; ఇండ్ల పై అధికారుపెట్టి అప్పు చేయుటకూ ప్రయత్నములు చేయుచున్నట్లు తెలియుచున్నది. అట్లు వారిని ఆక్రయించుటకుగాని, అధికారుపెట్టి అప్పులుచేయుటకుగాని అమెకు ఎలాటి హక్కున్నాలేదు కాబట్టి అమెవద్దనుండి సదరు ఇండ్లను ఎవ్వరు కొనుగోలు చేసుకొనరాదనిన్నీ; అధికారుపెట్టుకొని అప్పులు యివ్వరాదనిన్నీ అట్టు చేసి యెడల వారికి ఎలాటి హక్కులనూ విధ్వంస కనిన్నీ చేసుకోవడమునకు అట్టి లక్ష్మివాటి బాధ్యులగుటన్నారనిన్నీ ముందుమూలముగా తెలియపర్చడమైనది.

— ఇట్లు —

రాళ్ళపల్లి వెంకటసుబ్రహ్మణ్యం

నెల్లూరు 14-5-1973.

చిత్ర సమీక్ష

ఆంధ్ర ప్రేక్షకులకొక అపూర్వ కానుక—
విశ్వనాథ్ దర్శకత్వం పరిపూర్ణతనందుకున్న,
శారద అనన్య సామాన్యంగా నటించిన చిత్రం

శారద

మానవ జీవితం చాలా విచిత్రమైంది. అందుకేనేమో మనిషి జీవితం ఒకతాటన సాగాలనుకుంటే మరోదోటిని అంకితమవుతూ వుంటుంది.

అలాంటిదే లోగడ విడుదలైనపాదపీఠిక ద్వారా ఎంతో మంచిపేరుగా, అందుకున్నా, దానికి ఆశించినంతగా ఎత్తిగిపోయిన ఒక సుకుమార పరిమళపుష్ప విషాదగాథ "శారద" చిత్రం.

అన్నపూర్ణ సినీ ఎంటర్ ప్రైజెస్ వారు ఆంధ్రప్రేక్షకులకోసం అందించిన అపూర్వ కానుక అనిగూడా చెప్పాలి.

ఇంకా చెప్పవలసివస్తే దర్శకుడు కె. విశ్వనాథ్ తెలుగు సినిమాలకు రూపొందించిన అన్ని చిత్రాలలోకి శారద 'టాప్' నుంచి తొలగకుండా శారదకు వటికారమంటగట్టి తనభర్తకోసం ఎదురుచూస్తూ శారదామూర్తినుంచి తనభర్తనని అందంగా మలచుకున్న శారద అమె మనసులో చిరస్థాయిగా నిలిచిపోతుంది. అటువంటిపాత్రని చెరగొట్టకుండా యిచ్చిన లేక అమె అనగా యిక్కడ గా, అమె భర్త చనిపోయిట్టు శారదకు చెప్పలేదు

ఒకరోజు మూర్తి అనే డాక్టరు వస్తే ను అతడు పూర్తి మానసికంగా యింట్లో పెళ్ళికి వస్తాడు. అ డాక్టరు మన్మోహన్ శారద భర్త కృష్ణమూర్తిలాగే వుంటాడు. తనభర్తకోసం ఎదురుచూస్తూ శారదా మూర్తినుంచి తనభర్తనని అందంగా

గ్రిద్దలూరు గోపాలరావు

దించిన కొత్తవాడు "శారద" చిత్రం

"శారద" కథ చాలాబలమైనది, విలువైనది, ఇతవరకు రాసివిని ఎరుగనటువంటిది.

శారద పల్లెటూరిపిల్ల. అమాయకురాలు. తోటిమానవులపట్ల దయాదాక్షిణ్యాలు గల సంస్కారులు. పట్నంవెళ్ళి డాక్టరుచదివి ఆ పల్లెటూరులోనే ప్రాక్టీసు పెట్టిన కృష్ణమూర్తి ఆ అమ్మాయిని ప్రేమించి పెండ్లాడుకొంటాడు. తోటనవుగాతి కృష్ణమూర్తి ప్రవ్క్కవూరిలో ప్రమాదంలో వున్న రోగిని పరీక్షచేసేందుకు వెళ్ళవలసి వస్తుంది. తిరిగివచ్చేప్పుడు గోదావరిలో పడవప్రమాదంలో చనిపోతాడు కృష్ణమూర్తి. పడవప్రమాదం విన్నవెంటనే 'షాక్' పొంగిపోతుంది. అసలవిషయం తెలుసుకున్న మూర్తి, శారద మానసికస్థితి చక్కబడేందుకు పూనుకుంటాడు. బస్తీకి తీసుకుపోతాడు శారదభర్తగా మూర్తి నటిస్తాడు. అందుకు మూర్తి భార్యకూడా అంగీకరించి తనభర్త వైద్యవృత్తితో పవాక గిస్తుంది మూర్తి శారదభర్త అని మనసు స్థిమితపరచుకొని మునుపంగా జీవిస్తున్న శారదకు ఒకరోజు నిజం తెలుస్తుంది. తన భర్త పడవప్రమాదంలో చనిపోయాడని తెలుసుకొని అంత్యక్రియలు వైధవ్యాన్ని ఆలింగనచేసుకొని, తనవూరు ప్రయాణం సాగిస్తుంది. గోదావరి పడవమీద పోతూ తనభర్తతో గోదావరిట్టు గత స్మృతులను తలపోసుకుంటూ వుంటుంది.

ఈ వకిలోకంని శారద 'షాక్' నుంచి తేరుకున్న శారదకు వటికారమంటగట్టి తనభర్తగా నిస్తాడన్న అతడు మనసులో శాశ్వతంగా నిలిచిపోతాడు. అ కీర్తనిశాశ్వతాన్ని చెరగొట్టకుండా యిచ్చిన లేక అమె అనగా యిక్కడ గా, అమె భర్త చనిపోయిట్టు శారదకు చెప్పలేదు

ఒకరోజు మూర్తి అనే డాక్టరు వస్తే ను అతడు అపూర్వ మానసికుడని యింట్లో పెళ్ళికి వస్తాడు. అ డాక్టరు మన్మోహన్ శారద భర్త కృష్ణమూర్తిలాగే వుంటాడు. తనభర్తకోసం ఎదురుచూస్తూ శారదా మూర్తినుంచి తనభర్తనని అందంగా

అమె గాయం మానిపోతుంది. ప్రాణం వచ్చిలోకం చేరుతుంది.

క్రొత్తరూపాంచించడంలో దర్శకని కావవాశక్తి, నైపుణ్యాలు కొనియాడతగినవి ఒక సన్నివేశమేదిటి, ప్రతి సన్నివేశంలోను దర్శకుడు జీవించాడు. ప్రతి పాత్రలోను దర్శకుని ప్రతిభ తొంగిచూస్తూవుంటుంది.

చిత్రంలో చాలా చక్కని, చిక్కని సన్నివేశాలున్నాయి. ప్రతిసన్నివేశాలూ ఆకర్షించింది ప్రేక్షకుల మనసును అలవరచుకొని చిలిపించేస్తాయి కొన్ని సన్నివేశాలు.

అమాయకురాలు, అందరికీ అతీయురాలు అయిన శారద తనభర్తను శోభనపు రోజు రాత్రి తొలగొట్టుకున్న విషమ ఘట్టంలో "అయ్యోపాపం!" అని అవేదన పడని ప్రేక్షకహృదయం వుండదు దర్శకుడు అన్నివేశాన్ని గొప్పగాచూపాడు అవిరళంగా చిత్రం చివరన శారదజీవితం పడవప్రయాణంలో ఆకస్మికంగా సమాప్తమయ్యే సన్నివేశంలోగూడా దర్శకుడు హృదయాన్ని కరిలించే నిశ్శబ్ద సంగీతం పొప్పించాడు. ప్రేక్షకులను కావ్యాంధ్ర లోకంలోకి తీసుకుపోయే ప్రయత్నం చేసినట్లు అనిపించింది.

శోభనపురాత్రి శోకపురాత్రి అని తెలియక శారద ప్రతిటలో తొలిరేయికాంక్షల పరిమళాన్ని కలలా కదిలించింది సన్నివేశం ప్రేక్షకుల మనసును కాలుస్తుంది. మూర్తి తిరిగి వచ్చేస్తే బాగుండుంటే తనభర్త వెళ్ళిపోతున్నాడని శారద ఆ పడవవెంట గోదావరిలోకి దూకటం, ఎంతచెప్పినా వినకపోవటంతో అమె అన అమెను చెంపమీద కొట్టటం, అ వైనం ప్రేక్షకుల్లో, రోలా తాను పూజిస్తున్న దేవాయలోని దేవు దగ్గరకు వచ్చి తన భాగ్యదేవతను వుత్కంతో వెళ్ళగ్రక్కటం, అక్కడ్డిటి వీక్షణంతో గుడిగంటను ప్రోగించటం-యీ సన్నివేశాలు ప్రాణికి పులిపూలు, దర్శకుని అరుదైన భావాలకు నిదర్శనాలు.

—శారద 7 వ పేజీలో

నెల్లూరులో చంద్రకళ



13 తేది సాయంత్రం చంద్రకళ నెల్లూరు వచ్చినందుకు 'నెప్యా' తేరిటి విందుతో వాళ్ళకారించింది. చంద్రకళతో 'నెప్యా' ప్రొపైటెయిలు శ్రీ దోనెవర్తి కన్నయ్య దంపతులు.

ప్రశ్నోత్తరావళి

పి. పెంచలయ్య నాయుడు

ప్రవయిక పాలగమ్మి పద్మరాజు ఎవరు?

★ నటీనటుల అడ్రసులకోసం చాలామంది మీరు పాపం, ఎక్కడ తడి అడుగుతున్నారో?— లక్ష్మీపురం, రాయపేటు, ప్రశ్న- 14

విస్సా నెల్లూరు

విజయావారి 'గంగ-మంగ'లో వారి పర్మినెంట్ ఆర్టిస్టు రమాప్రభ లేరెందువల్ల? నగిరెడ్డికి రమాప్రభ పడడం లేదా?

★ పడవప్రమాదమంటూ వీటిలో లేదు యున్న నటులతో సిద్ధమవుతున్నారు.

వి. వెంకటేశ్వరరావు కోనసముద్రం

సెన్సార్ బోర్డువారి ఎ, యు సర్టిఫికేటుకు తేడా ఏమిటి?

★ ఎ సర్టిఫికేట్ చిత్రాన్ని మైనరు పిల్లలు చూడరాదని నిషేధం. యు సర్టిఫికేట్ గ్రామ నర్వజనులకూ.

డి సుధాకరరెడ్డి పిడూరు

'వైజయంతి – వైజయంతీ' గ్రామం ఎంతవరకు వచ్చింది?

★ మునుపు రాజకీయ సమస్యా పరిష్కారం నిర్వహించి; సీమా సంగతి తర్వాత.

ఎస్. కాలేషా సూళ్ళూరుపేట

ప్రతివారం మీ ప్రశ్నకోసం ఎదురు చూస్తాను. అదుర్తాలో నా ప్రశ్న లోపం చూస్తాను. కానీ మీరింతవరకు నా ప్రశ్నల కైనకు ఒకవిన్నరో దయ చేసి చెప్పండి?

★ మీరు పదిమందికీ ఉపకరించే యివ్వడే పంపాను.

ఎస్. వేణు నెల్లూరు

ఆగవతివారి 'టక్కరిదొంగ 203'లో రాజా వుత్తరాలను సంహరించినది నాగేశ్వరరావు వాళ్ళకోసం వడానికి కారణం భయమా?

★ అదిలాదు. ఆ పాత్ర అయనకు నచ్చలేదు.

టి. మనోహర్ గూడూరు

'దేశోద్ధారకులు'లోని గొప్ప విశేషాలు – అంటూ గ్రిద్దలూరు గోపాలరావు గారు ద్వంద్వార్థాలతో నమిళించారు. అయన దానిని పార్టీ పీలింగ్‌తో వ్రాసినట్టుంది మీరేమంటారు?

★ 'దేశోద్ధారకులు' నేను చూశాలేదు. గోపాలరావుగారికి పార్టీలేమీలేవు. అందువ అభిప్రాయం రాయటంలో తప్పేముంది?

పి. హుస్సేన్ కురిచేడు

మద్దుకన తెలుగు సంపదాయానికి విరుద్ధమని ఒకవంక ప్రవకట లిస్తూ మనకాలు మరోవంక నగ్నసత్యాలు, మానభగదృశ్యాలో నటించడానికి సిద్ధమౌతున్నారు. దీన్ని వేమనాలి?

★ మన కాలందరు తెలుగు సంప్రదాయం ప్రకారం నటిస్తున్నారో చదివే పాళ్ళంతవరకు అలాటిది రాస్తూనే వుంటారు.

ఎ. ఎమ్. రాజా నెల్లూరు

'దేవుడు చేసిన మనుషులు'లో రామారావు వస్తున్నాడా? కృష్ణ వేదో అన్నాడని రామారావు నిరాకరించడం

విన్నాను నిజమేనా?

★ ఆ ప్రోమ్యం లాగానే ఆటీములాటకూడా రేగిటి; అలాగే అరిపోయింది. ఇప్పుడు సమైక్యంగానే వున్నారు.

విజయవాణి కావలి

22 రోజులు చిత్రం 'అలంగారం' 102 రోజులు, 33 రోజులు క్రమం 'కొడుకు - కోడలు' 108 రోజులు, 44 రోజుల 'ఇల్లు-ఇల్లాలు' 144 రోజులు ప్రకర్షించిన పడటంలో అంతర్యమేమిటి?

★ అంటే – ఎక్కడా అడకుండానే కేంద్రం పేపర్లలో మాత్రమే అశాయం బాగా?

ఎం. తిరిపాల్ పుదూరు

తమిళచిత్రం 'బాబు'ను తెలుగులో విజయచిత్ర ప్రొడక్షన్స్ వారు నిర్మిస్తున్నారని విన్నాము. మళ్ళీ ఉత్పాదక్షన్స్ వారు తీసున్నారని అన్నారు. ఏది నిజం?

★ రెండో నిర్మాత ఎన్. ఈశ్వర్. అన్నకు ఉమాప్రొడక్షన్స్ బ్యానర్‌మీదే తీస్తున్నాడు.

ఆర్. వెంకురామారెడ్డి నెల్లూరు

చిత్రకల్పనావారి 'అందాలరాముడు'లో నాయిక ఎవరు?

★ లత అనే కొత్త అమ్మాయి.

జె. రాధిక తలమంచి

పిలిమ్‌ఫేర్ అవార్డుల్లో 'శ్రీకృష్ణ సత్య'లో జయలలిత తెలుగు రత్నమనటానికి కారణం న్యాయమేనా?

★ తెలుగు, తమిళంలోకూడా అమే వర్ణించింది. అ సందర్భంగా అమె పత్రికా ప్రతినిధులను సమావేశపరచి, వేణు గోపాల్ అనే వ్యక్తినుంచి ఉత్తరాన్ని పరిచయాలుట్టి అయన తనను ఉత్తరాన్ని సరిగా ఎని కట్టినట్టు కొందరు అనుకుంటున్నారని, అలా కాదని తన క్తా వల్లనే వచ్చిందనట్టూ చెప్పింది. ఇలా వారు ఎవరు చేశారో ఎవరికెరిపి.

పి. ఆదిశేషయ్య నెల్లూరు

నాయిక ప్రసవించిన తర్వాత నాయకుడు అమెదగ్గరకు వెళ్ళాడు; ఇద్దరూ తిరిగి కలిసి ఒకరినొకరు చూసుకుంటారు. సాధారణంగా చిత్రాల్లో కనిపించే సన్నివేశమిది. అ చూపుల ర్థమేమిటి?

★ మళ్ళీ ఎప్పుడు యిద్దరికి కాలిపి వస్తుందోనని!

ఆర్. మధుకుమార్ నెల్లూరు

మీరు నాగేశ్వరావుపార్టీ 'దేశోద్ధారకులు' వంద రోజులకు తక్కువకాకుండా అడ్డు పడినట్లనిపించలేదా?

★ దానికి పార్టీలేదు గమనించలేదు 'దేశోద్ధారకులు' తప్పక వంద రోజులు అడ్డుంది.

ప్రశ్నలను...

పాఠకులు ప్రశ్నలను ఈక్రింది అడ్రసుకు పంపాలి

కొలను బ్రహ్మానందరావు,
7–వాగ్దేవీరావు రోడ్డు,
టి. నగర్, మద్రాసు–17.

శివారెడ్డి పద్యాలు

త్యాగము, భోగము

అయ్యా ఆర్. ఎస్. రెడ్డి!
వెయ్యికి నిన్నుబోలు పరంబరలే
దెయ్యెడ, త్యాగము భోగము
యియ్యెడి నీపొత్తు చిక్కక అడిగేరా!

కలిగినోడి మనసు కరగాలె, మాడలె
కానులున్నవాడు కంటిని దయ,
వన్నె భాగ్యశాలి పూదారికలకాయు
మ కిపనిమెచ్చి వద్దతిచ్చు!

పిల్లలామాత్రి పేర్లు వ్రాసిస్తి
వన్నెకొంపగోరి, పూరియుట
బాధగింట ఎవడు బతిమాలేయు నెందాక
దర్మయోగి నీవుగాక మరిని?

చెయి,రాదు మట్టి వెయ్యాల మకరంబె,
పైసాలంటె మనసు పరితపించు,
మాటకంట నీకు మనసెట్లు వొచ్చింది
ధనములక్షలాది ధర్మమిడగ?

ప్యాకలాడుతారు పదలక్ష, లచ్చన్న!
పైనుగులాడు పేరుగొంటు
పెద్దవారు, నీవు పెదరాల్రొత్తకై వ
ఇచ్చివేసి వున్నావిధిలోనిడు!

భారత ప్రశస్తి-డాక్టర్ గోపాలరెడ్డి

చెలు ప్రాయమంగె శ్రీనివాసుల్‌రెడ్డి
కన్నుమూసినాడు పొన్న లాలు
మృత్యువునకు శతముకు లేదెందు
కాలయముడు కలశోకంబు!

అమరజీవి బ్రాహ్మణార్ధమ్ము శివయ్య
పేర బాలబాల్లో పెద్దదప్పు
కాన్కగొప్ప గొప్పవిశి సన్మానమ్ము
ఆటవెలది పొత్తు ఆదోరవత్తు!

ఆటవెలదులందు అమృతోపమానంగ
కనమలారువారు కవిత చెప్ప
కాకతీయలో కాంతరాగాన్ని విరించి
చెప్పవకపె అంత గొప్పనరలో!

కొరవులనుగూర్చి, కాటేయులనుగూర్చి,
కావ్యముల గూర్చి, కవులగూర్చి
వినవికనని కొత్తవిషయాలు గోపాల
రెడ్డి యొసంగిరి, గడ్డ పెరుగు!

బ్రహ్మానేత్ర వ్యాసక బ్రాహ్మణులు గూర్చి
తెలపరాదు మనము తాకరాదు
అవి చాలవేరు, అప్పట్లో ప్రజవేరు
వందమేరు గతి నక్కతేరు!

గోపాలరెడ్డి! మెచ్చా
నీ పాండితిలేదు కాని నీదైపోయినా,
టీపార్టి యిచ్చి రేపో
మాకొక గౌరవాస్త, మాపూరొస్తా?

సత్కారము

సాంబమూర్తి గార్కి సత్కారమొనరించి
గౌరవించె ఎల్లికార్జునయ్య
వందప్రస్తిబోర్డు పాత్రుడు సాంబర్య
అన్నిగతుల దీటుగా తలడు!

పోతన్నా! నీక నము
నేను మిఠాయుంటిదోయి, నిన్నటిల కవుల్
భూతలమున యిక పుట్టరు,
చేతులతోందితి నీకు చేతునమస్సుల్!

జిల్లా గ్రంథాలయము

పాడుబెట్టినట్లు, పెటికిగట్ట,
బిల్లిగవ్వ ఖర్చుపెట్ట,
నక్కుకొమ్ము దొక్కనాడు నాగరెడ్డి
చెందయ్యా థాంక్సు అందజేయ!

ఆశ దించి నిన్ను అశీర్వదించాల
వస్తానో రేపో, వదలు కోడి
కుర్మ చెప్పి పెట్టు, కూడొద్దు నీళ్లొద్దు
కట మెద్దు వేసి నకలొద్దు!

ఉన్నమాట (3-వ పేజీ కొరవ)

వ్యధాకవి కలసుకున్నవారిలో వెంకట రెడ్డి ఒక్కడే నోరెత్తి రెండు మాటలైనా మాట్లాడగలిగినట్లు; అంధులకు అమోఘ యోగ్యమైన పరిష్కారం చేయవలెనని కోరి నట్లు తనకు తెలిసిందని శ్రీ టి. సి. కాంతయ్య చెప్పినట్లు మాకో ఒక మిత్రు డన్నారు. అటువంటి సందర్భంలో 'ఆంధ్ర పత్రిక' విలేఖరి వెంకటరెడ్డి వేర్పాటువాదై పోతున్నాడని వార్త ప్రచురించడం ఎంత కల్ప నేమో చూడండి! అందులోను, పి.వి. బలహీనుడైపోయాడు కాబట్టి మారిపోతు న్నారని చిత్రించడం ఎంత నీచంగా వుందో చూడండి!

అనం వాళ్ళకు ఈ విలేఖరి ఇప్పుడు వ్యతిరేకుడు; ఆ వ్యతిరేకత వల్ల ఈ విధమైన దుష్ప్రచారం చేస్తున్నాడా అనేది మర్మ. శ్రీ పెళ్ళకూరు రామచంద్రారెడ్డి విషయంలోను ఈ విధంగానే జరిగింది. పెళ్ళకూరు టి.టి. సుబ్బారెడ్డిని మద్రా సులోకలుసుకొని వేర్పాటువాదంవిప్పించ వలసిందని ప్రాధేయపడినట్లు, ఆయన ప్రత్యేకవాదనదై జిల్లాలోని మేగోరె పద్ధె రాలతో మాట్లాడి, వారితో కలిసి పనిచేసు కోవలసినట్లు వరం ప్రసాదించాడనేది ఆ వార్త. ఈ వార్తవలెనే అదీ ఒక్క 'ఆంధ్ర పత్రిక'లో మాత్రం వచ్చింది. దీనిబట్టి తెలుస్తున్నదేమంటే, ఆ విలేఖరిచే ఒక అదృశ్యశక్తి ఈ దుష్ప్రచారం చేయిస్తున్న దనేది స్పష్టం. ఆ శక్తి ఎవరో తన కు తెలుసునని వెంకటరెడ్డి అన్నారు. వెంకట రెడ్డిగారికేకాదు, ఆశక్తి అందరికీతెలిసిందే అది లాభకారి గనిఆ నాయకుడను కుంటున్నాడో ఏమోగాని; దాలపార పాటు. ఇటువంటివి పిరికివేష్టలు ప్రతికు వస్తాయి. ఇవిమనిషి అంతస్తును, స్థాయిని పెంచవు!

' ' '

ఆ విలేఖరి అనం వాళ్ళకు వ్యతిరేకి అన్నాము. ఇప్పుడు వ్యతిరేకేగాని, ఒక ప్పుడు వారి ఆస్థాన విలేఖరిగా వుండిన వాడే! ఇప్పుడాయన్ను ఇంకొకరు వుపయో గించుకుంటున్నట్లే, అప్పుడు అనం వాళ్ళు వుపయోగించుకున్నారు. ఇప్పుడు వుప యోగించుకుంటున్న శక్తి ఒకప్పుడు ఈ విలేఖరిని తీసిపారెయ్యమని ఆ ప్రపత్రిక అధిపతులకు చెప్పుతున్న విషయం నాకే కాదు, శ్రీగోపాలకృష్ణారెడ్డికికూడా తెలుసు. పాపం, ఆ విలేఖరి ఎప్పుడూ ఈ విధం గానే ఎవరికో ఒకరికి వుడిగం చేయడా నికే అలవాటుపడిపోయాడు!

సరిగా సంవత్సరం క్రితం - ఏదో సందర్భంలో వెంకటరెడ్డి-ఆ విలేఖరి మధ్య వాగ్వాదం జరిగిందట. దానితో తనకేదో భయంగా వుందని, రక్షణ కల్పించవల సిందని ఆ విలేఖరి పోలీసుకు పిటిషన్ పెట్టుకున్నాడు. అప్పుడు జర్నలిస్టుల సంఘం చేతకూడా ఒక తీర్మానం చేయిం చాడు. మొన్న టి. వ. కార్యాలయంలో ఈ విలేఖరి 'దౌర్జన్యం' అనడం, వెంకట రెడ్డి అభిమానులు కొట్టబోవడం కె. వి. ఆర్. దగ్గరరాలకు దాడు అనడం వెంకటరెడ్డి గారుకూడా తన అనుయాయులను మందలించి, సర్దుబాటుచేయడం జరిగింది. దాని మీద వెంకటరెడ్డి గారిమీదక్కడపోలీసుకు రిపోర్టు చేయడమే కాకుండా, కలెక్టరుకు కూడా స్వయంగా వేడుకోవడం జరిగింది. కలెక్టరు వద్దకు ఈయన్ను తీసుకుపోయింది ఎవరైందికూడా అందరికీ తెలుసు. అదికాదు గమనించవలసిన విషయం; ఒక పత్రిక

విలేఖరి తరచు ఈ విధంగా 'రక్షణ' కోరడం ఎవరిలోనైనా విచిత్రమైన అభి ప్రాయాన్ని కల్గిసుంది? అది అతనివల్ల సాధారణంగా, హీనమైన అభిప్రాయాన్ని కల్గిస్తుందా? అనాడు వెంకటరెడ్డి 'దౌర్జన్యం'ను, 'ఆంధ్రప్రభ'ను 'శివసేనా' పరిగణించి ఖండించిన నెల్లూరు జర్నలిస్టులు ఆ విలేఖరి నోటిపత్రాన్ని, దుష్ప్రచారాన్ని ఖండిస్తూ ఎందుకు తీర్మా నించరు? ఆనాడు అంగరలో కొరవడిన నున్న 'విశాలాంధ్ర' విలేఖరి సత్యవు వార్తల పాదాన్ని ఎందుకు ఆక్షేపణగా పరిగణించరు? ఉద్యమ సందర్భంలో, ఆదిహారైన సంగతి పోలిసింది, అందులో దిన పత్రిక విలేఖరిమీద దౌర్జన్యం జరిగిందే, దాన్నెందుకు ఖండించలేకపోయారు ఈ 'జర్నలిస్టులు'? నెల్లూరు జర్నలిస్టులమా అయన పటోడు పోయినా రమణులో వాల! అంతేనా?

ఏమైనా 'ఆంధ్రపత్రిక' విలేఖరి వ్యవ హారం అన్ని విధాల జుగుప్సాకరంగా వుంది. 'ఆంధ్రపత్రిక' వారికి అయనతో ఏమి విశేషం కనపడుతున్నదో అర్థంకాదు. శ్రీరాధాకృష్ణవంటి యువకుల అధ్యక్షంలో కూడా ఈ మసలిపద్ధతులకు ఎట్లాచెల్లా మణి లభిస్తున్నదో అర్థంకావటంలేదు. ఒక విలేఖరివల్ల అంత గర్వించదగిన చరిత్రగల పత్రికకు ఎంత నీచస్థాయి ప్రాప్తించబడుతున్నదో వారు గమనించ లేకపోవడం ఆశ్చర్యం. దురుద్దేశ్యంతో జరిగే దుష్ప్రచారాలను ప్రెస్ కౌన్సిల్ దృష్టికి తీసుకుపోవడమొక్కటే ఇక మిగి లిన మార్గం!

చిత్రసమీక్ష (6-వ పేజీ కొరవ)

"శారద" చిత్రంలో శారద పాత్రను శారద పోషించింది. ఈ చిత్రం ఉత్తమ స్థాయిన దనునేందుకు దర్శకుడు ఒక ఎత్తు అయితే శారద నటన పదిరెట్లుగా తోడ్పడింది. అగ్నిపరీక్షలాంటి పాత్ర కాకపోయి, విభిన్నంగా అమాయకతను, హృదయవేదనను, వేదనాను భూతిని, ఉన్మాద్యాన్ని మొదటి స్థాయిలో తారక అద్భుతంగా చూపించి దర్శకుని భావా లను తనన్నటలో, సంభాషణల పూర్ణా రణలో, అభినయంలో వ్యక్తీకరించి వేసింది. ఒక్కమాటలో చెప్పాలంటే యీ చిత్రంలో శారద నటన అపూర్వం. అనన్యం. ఆమె పొందిన "ఊర్వశి" బిరుదు పుంచి పదివతిస్తూవుంది ఆమె నటనాచైతన్యాలు.

తర్వాత చెప్పుకోతగింది సత్యనారా యణ. ఇక నెరిన విలన్ పాత్రలు ఎం దుకు రద్దుకారో అర్థంగాదు విలన్‌పాత్రల కంటె వుదాత్తమైన పాత్రల్లో చక్కగా రాణించగలనని శేషయ్య పాత్రలో రుజువు చేస్తున్నాడు సత్యనారాయణ. శోభన్‌బాబు బలమైనపాత్ర కాకపోయినా దాన్ని బలహీనపరచలేదు. రావుగోపాల రావు హుందా చెడకుండా నటించాడు. జయతీ తన చిన్నపాత్రలో పరితికేకుండా నటించింది. రాజబాబు, అల్లు రామ లింగయ్యలు రచ చేశారు.

వాల్తేరుంత శివరామకృష్ణయ్య మాటలు చాలాబాగున్నాయి. పి. నారా యణరెడ్డి రచించిన వ్రాసిన పాటలు కూడా వినసొగినవి. చక్రవర్తి సంగీతం గ్రాహ్యంగావుంది. ఛాయాగ్రహణంలో ప్రత్యేకతవుంది.

కళాపూర్ణ వ్యాసముంచి విశ్వ నాథ్ దర్శకత్వం వహించిన చిత్రమిది. విశ్వనాథ్ దర్శకత్వం యీ చిత్రంలో పరిపూర్ణత నందుకున్నది.

జయప్రకాష్ (3-వ పేజీ కొరవ)

కాల కింగపాటు జరిగిందని అప్పుడనడా నికి ఎవరికీ వీలుండేదికాదు. తొందర పాటు ధోరణిని వ్యథావమంత్రి నవరించు కోవడం ఎందుకైనా మంచిది."

' ' '

వాటర్ గేట్ అంటే నీటిద్వారం అని అర్థం. ఆ పేరుగల ఒక హోటల్ లో ఎదటపార్టీవారు గాలించిన సమావేశాల రహస్యాలను నిగ్సన్ నమ్మినబంట్లు కని పెట్టినారు. అందుకై గోడలలో రహస్య సాధనాలుంచినారు.

ఇది పొక్కింది.

పత్రికారాజములు నిగ్సన్ సేవకుల చేష్టలను వెల్లడించి, షింకరించి. టి.వి. కదకు నిగ్సన్ స్వయంగా అవి నిజమని అంగీకరించినాడు. ఆ తప్పినాకి కొంద రిని డిస్మిస్ చేశాడు.

ఐనా, తృప్తిలేదు.

తానే చేయించినట్లు అంగీకరించి, నిగ్సన్ దిగిపోక తప్పదేమో?- మరొక ఎన్నిక తథ్యమేమో?- అని విమర్శకులు కొందరు భావిస్తున్నారు. ఈ పంక్తుల దే లోపల పరిస్థితి ముంచుకవస్తే ఆశ్చర్య పడవలసిన పనిలేదు.

ఇంతకూ వాటర్(ఋ) గేట్ (ద్వారం) దాటి వరదలైవచ్చి ముంచివేస్తున్నది

బ్రిటిష్ పార్లమెంటుకు అబద్ధం చెప్ప నందుకు ఒక మంత్రి (ప్రొఫ్యూమో) దిగి పోయిన సంగతి జగద్విదితంగదా!

' ' '

పార్లమెంటును కాదు, ప్రజా బాహ ళ్యాన్ని నట్టవగలే మోసగించే నాయకులే ఆంధ్రప్రదేశానికి దక్కినారు. అది మన ప్రత్యేక సౌభాగ్యం. నిన్నటి విభజన వాదులు నేటి సమైక్యవాదులు. నేటి విభ జన విభజనవాదులు రేపటి సమైక్య వాదుల!

నాడు బ్రహ్మానందరెడ్డి తెలంగాణ ముఖ్యమా లేక ప్రత్యేక తెలంగాణా ముఖ్యమా అని సవాల్ చేస్తే జవాబు చెప్ప గలిగిన వారెవరైనా వుండిరా? ఇప్పుడు పి. వి. పోవడం ముఖ్యమా ప్రత్యేకాంధ్ర ముఖ్యమా అనే ప్రశ్నకు ఎవరు జవాబు చెప్పగలవారు?

పి. వి. స్థానే మరొక నాయకుడు రానే కాంగ్రెస్‌పార్టీలోని ఆంధ్ర విభజన వాదులు, ఆంధ్ర సమైక్యవాదులు ఏకమై పీఠస్థాపనకు కొనసాగించడానికి సమ్మ తిస్తారని ఆశవాణి (లేక అంతర్వాణి అందాం, దానిని ప్రస్తుతం') పల్కింది. కాని, తెలంగాణాలో ఏమవుతుందీ? వాద్ధూ డిటో?

ఐతే మిగిలింది తెన్నేటి, లచ్చన్న, శైలజ, సి. వి. కె జనసంఘ పద్ధెగాలు ప్రత్యేకాంధ్రానికి! - సోషలిస్టు. జనసంఘ శక్తులు ప్రత్యేక తెలంగాణా కోసం మిగిలి వుంటవి!

షేక్స్పియర్ రచించిన జూలియస్ సీజర్ నాటకంలో బ్రూటస్, ఆంటోనీల పాత్రలు జ్ఞప్తికి వస్తున్నవి. ఐతే ఆంధ్ర-తెలంగాణా నాటకరంగంలో అంతా ఆంటో నీలేగాని బ్రూటస్‌వంటివారేరి?

అట్టిరు, చిత్తశుద్ధితో, నమ్ము అభిష్టా నెరవేరకున్నా, చేసిన ప్రతిజ్ఞ కొరయా ఉకే కట్టుబడి వుంటే, వారిపల వింతే విధా నాలు హేతుకరం గాకుండా సత్యాగహా న్యూనాన్ని కట్టుబడి వుంటే, వారితో ఏకీభ వించని వారికూడా వారిని అభిమానిస్తారు.

ప్రస్తుతం పదవిని అనుభవిస్తూ, తమ స్వంత లాభం కోసమే ఒక్కొని తిక్కొ తిక్కొని ఒక్కొ చేస్తూ, బాహాటంగా వంచ రించే నాయకులు ఏకరాష్ట్రాన్ని పాలిం చినా, రెండింటి పాలించినా, అవి నాయ కులరాజ్యాలేగాని ప్రజల రాజ్యాలు గావు

వ్యతిరేక నినాదంగా, వివేకంతో 'విన దగు నెవ్వరు చెప్పిన వినినంతనె వేగ పడక వివరించదగున్' అనే పద్ధతిలో నడుచుకుని, ఒక సూత్రశక్తిని సృష్టించు కుంటేనే వారికి మోక్షం!

అన్యధా శరణం నాస్తి!

జమీన్‌రైతు

సంవత్సరం చందా	రు. 10-00
6 మాసములకు	రు. 5-00
విడిప్రతి	రు. 00.20

నర్సాపురం సబుకోర్టులో

O. S. 123 of 71

దుగ్గా వెంకటరత్నం —వాది.
కట్టారి మాణిక్యాలరావు, వగైరా-
—ప్రతివాదులు.

4 వ ప్రతివాది- మంతెన సత్యనారాయణ రాజు, తండ్రి సుబ్బరాజు, సాం॥ ఆచూరు తణుకు డి. ము. కోర్టు.

యీనెంబరు దావాలో 4-వ ప్రతివాదికి ఎన్నిసార్లు దావానమన్లు చేసినను సదరు సమన్లు అమలు జరుగుటలేదు. కోర్టువారు 4-వ ప్రతివాదికి దావానమన్లు సబుసర్వీసు పై పత్రికేషను ద్వారా 4-వ ప్రతివాదికి దావానమన్లు జారీచేయుటకు 14-6-73 తేదికి వాయిదా వేసినారు. సదరుతేదీ ఉద యము 11 గంటలకు కోర్టుకు హాజరయి ఆక్షేపణలు తెలియజేయవలెను. లేని యెడల దిన్నెక్సులను ఎక్సుపార్టీచేసి ముందు గ్రంథం జరుపబడును.

—యం. రాజారాం.
వాది తరపు అడ్వొకేటు.

మార్కాపురం డి.ము. కోర్టులో

E. P. 4/70 S. C. 155/1968

యిక్కుర్తి శెట్టి వెంకటసుబ్బయ్య, పోతిరాజు కొమార్తె కాపుల అదిలక్ష్మమ్మ -డి. హో. గద్దలపాటి సుబ్బరాయుడు. -జె. డి. S/O వెంకయ్య సాకిన వెంకటరెడ్డి పై మార్కాపురం తాలూకా.

యీనెంబరు జె. డి. డిక్రీదాకీ వసూలు చేసుకొనుటకు జె. డి. తాలూకు యీక్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని 6-6-73 తేది వుదయం 10 గంటల నుండి పై కోర్టు యెదుట వేలం వేయబడును. గనుక పాట పాడదలచినవారు పాల్గొనవచ్చును.

షెడ్యూలు : ఒంగోలు డి॥ దర్శరావు పేట రి॥ డి॥, మార్కాపురం సబ్ డి॥, మార్కాపురం తాలూకా వుల్లలచెర్వు యిలాకా పొలంలో జె. డి. తాలూకు భూమికి నెంబరువారి వివరము-

సర్వే 895 ఎ. 34-93 పైకి ఎ 6-56 సెన్నారుకున్నది రెండువంతులు. 1వ వంతు ఎ 1-34 సెంట్లు. 0-551 హెక్టార్లు అం దాజా క్రయం : 250/-లు. 2 వ వంతు ఎ 5-20 సెంట్లు. 2-104 హెక్టార్లు అం దాజా క్రయం : 400/-లు.

—ఎ. వి. సుబ్బారావుగారు.
డి. హో. తరపు అడ్వొకేటు.

సోంపేట డి. ము. కోర్టులో

O. S. 54 of 70 E. P. 49 of 71

కర్రి అప్పమ్మ -వాది (డిహో)
చెంచాళం కృష్ణమూర్తి -ప్రతివాది (జె)

యీ నెంబరు డిక్రీపైకం వగయిరా సొమ్ము వసూలు నిమిత్తం ప్రతివాది తా॥ యీదిగువ వివరించిన షెడ్యూలు దాఖలా స్థిరాస్తి పై కోర్టులో తే 2-7-73 దీనాడు ఉదయం 11 గంటలనుండి సాయంకాలం 5 గంటల వరకు వేలం వేయబడును. పాట దార్లు వచ్చి పాల్గొనవచ్చును.

షెడ్యూలు: శ్రీకాకుళంజిల్లా సోంపేట సబ్ రి॥ వారి యిలాకా సోంపేట తా॥ పలాసపురం గ్రామం, పెద్దబీడు ఉత్తర శ్రేణిలో తూర్పు వం॥ షుమారు 6 మూరలు. 2-74 మీటర్లు, ఉ॥ ద॥ షుమారు 100 మూరలు. 45-76 మీటర్లుగల పెంకటిల్లు. బాకీ రు 6-00 లు. కిమ్మత్తు రు 800 లు హద్దులు: (తూ) సంగిలి అప్పడు తా॥ యిల్లు, (ద) రాజమార్గం, (ప) దువ్వ కోటేశం తా॥ యిల్లు. ఉ॥ అన్ని జగ్గడు వగైరా పెరళ్ళు.

సర్కారుపాట: రూ. 3000-00లు.
—యస్. సి. పట్నాయక్.
అడ్వొకేటు.

పల్లెల వార్తావళి

(8వ పేజీకొరవ)

ఉప్పూరులో నీటి వృద్ధి ప్రారంభమైంది. వరదు మొదలైన కాలిపోవడం, చెడి పోవడంవల్ల నీటి సరఫరాకు అంతరాయం కలిగి, పౌరులు దురవస్థల పాలవుతు న్నారు. తూర్పువీధి, బ్రాహ్మణవీధి, దిబ్బ పాలెం, నెహ్రూనగర్ తదితర ప్రాంతా లలో నీటి సరఫరా సక్రమంగాలేక ప్రజలు ఇబ్బందులకు గురి అవుతున్నారు.

ఎండలు మండిపోతున్నాయి. మునిసి పల్ ఛైర్మన్ ప్రత్యేక శ్రద్ధ తీసు కొనకపోతే, ప్రజలు అల్లాడిపోగలరు.

దివ్యజీవన సమాజం ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం వేదాంతసభలు జరుగు తున్నాయి 13 తేది ఆంధ్ర మహిళామండలి ఆవరణంలో శ్రీ సి.వి. కృష్ణయ్య అధ్యక్ష తన జరిగినసభలో విద్వాన్ శ్రీ బి. రంగా చార్యులు 'శరణాగతి' అను విష యాన్ని గూర్చి గంభీరంగా ఉపన్యసిం చారు. శరణాగతి ధర్మం అన్ని ధర్మాల కంటె భగవంతుని సాయుజ్యాన్ని పొందు టకు సులభతర మార్గమన్నారు. జుడిషల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేటు శ్రీ రామమోహన రావు నూనెపల్లి శక్తినిగూర్చి చక్కని ఉపన్యాసం చేశారు. కార్యదర్శి శ్రీ చదల వాడ వెంకటశేషయ్య వందనాలతో సాభ సమాప్తమైంది.

బ్యాంకింగ్ విస్తారణపై గూడూరు లయన్స్ క్లబ్ ఒక ఉపన్యాసం ఏర్పాటు చేసింది. స్థానిక స్టేట్‌బ్యాంకి ఏజంటు శ్రీ కె. రఘునాథరావు ముఖ్యంగా తది తర కార్యాలను స్టేట్‌బ్యాంకి చేస్తున్న సేవలను వివరించారు. లయన్స్ క్లబ్బు అధ్యక్షులు శ్రీ సి. వి. కృష్ణయ్య కోశాధికారి శ్రీ వల్లవరెడ్డి సుబ్బరామరెడ్డి తది తర ముఖ్యులు శ్రోతలు.

చిల్లకూరులోని శక్కర్ బాషా గురు కులమ్ ప్రాథమిక పాఠశాల వార్షికోత్స వము, గోపాలకృష్ణ గోఖలే జన్మదినోత్స వము 9 తేది జరిగాయి. సబ్ కలెక్టరు శ్రీ ఊం. వి. కృష్ణమూర్తి అధ్యక్షత వహించారు.

సర్వెంట్స్ ఆఫ్ ఇండియా సొసైటి కార్యదర్శి శ్రీ ఆర్. వెంకటరమణ ఆహూ తులకు స్వాగతం చెప్తూ 1958 లో శ్రీహరి కోట దీవిలోని కొనగిపాలెంలో ఏర్పాటు చేయబడిన స్కూలు, హాస్టలు–శ్రీహరి కోట రాకెట్ కేంద్రమైన కారణంగా 1971 లో చిల్లకూరుకు మార్చబడినవని చెప్పారు. హాస్టలులోని 60 మంది పిల్లలకు గూడూరు లయన్స్‌క్లబ్ అధ్యక్షులు శ్రీ సి. వి. కృష్ణయ్య తలా ఒకజత గుడ్డలు బహూక రించారని, డాక్టరు సి. ఆర్. రెడ్డి, డాక్టరు బి. భుజంగేంద్రరావుగార్లు ఈ పిల్లలకు ఉచితంగా వైద్యసహాయం అందిస్తున్నా రని వెల్లడిస్తూ, వారికి ధన్యవాదములు చెప్పారు.

సి. వి. కృష్ణయ్య, రోటరి అధ్యక్షుడు ఎస్. శ్రీనివాసన్, గుర్తేటి వీరసుబ్ర హ్మణ్యంగారలు గోఖలే జీవితాదర్శాన్ని విద్యార్థులు అనుసరించాలని వుద్బోధించారు. హెడ్మాష్టరు శ్రీ శ్రీరాములు నివేదిక చదు వగా, సబ్‌కలెక్టరు శ్రీకృష్ణమూర్తి సతీమణి శ్రీమతి మీనాక్షి బహుమతి ప్రదానం చేశారు. శ్రీ బత్తెన రామనర్స వందనా చరణం పాడారు.

శ్రీ వై. వి. పున్నారావు మాగుంట నగర్‌లోని తన గృహంలో మే 20 నుండి 26 తేది వరకు హనుమజ్జయంత్యుత్సవ ములు జరుపుతున్నారు. భజనలు, సంగీ తాలు, గీతాపారాయణాలు, చక్కని ఉప న్యాసాలు – మంచి కార్యక్రమం. భక్తులు తప్పిపోతగిందికాదు. —మా. వి.

కావలి కబుర్లు

విజయవాడ లయోలా కాలేజి విద్యా ర్థులపైన, అధ్యాపకులపైన సి. ఆర్. పి. జరిపిన లాఠీదార్జికి నిరసనగా జవహర్ భారతి కళాశాల విద్యార్థులు, ఉన్నత పాఠ శాలల విద్యార్థులు 10 తేది సమ్మెచేసి ఊరేగింపు జరిపారు. విద్యార్థి నాయకులు బాషా, రమణయ్య, రమణారెడ్డి, సుబ్బా రెడ్డిగారలు తరీజాకు ఒక మెమొరాండం కూడా పంపారు–విద్యార్థులను రెచ్చగొట్టే చర్యలకు దిగవద్దని.

శంకర జయంత్యుత్సవాలు శంకర మఠంలో జరిగాయి. విశేషపూజ, వేద పారాయణం, సూత్రభాష్య ప్రవచనాలు యథావిధిగా సాగిపోయాయి. వావిలాల వెంకటేశ్వరశాస్త్రి, గొట్టిముక్కల రామ కృష్ణశాస్త్రి, కేసరి సుందరరామశర్మ తమ ప్రసంగాల ద్వారా శంకరుల బోధా మృతాన్ని పంచారు. ములకట్ల వారి హరి కథ శ్రోతల కలలాపింది.

ఆఖరురోజు కార్యకర్తలు మొసలి కృష్ణ మూర్తి, ధారా నరసింహశాస్త్రిగారలు ఉపన్యాసకులను, వేదపండితులను సత్క రించారు.

కావలి అక్కినేని నాగేశ్వరరావు సాంస్కృతిక సంఘానికి పి. పాండు రంగయ్య అధ్యక్షుడుగ, ఎం. మాల్యాద్రి కార్యదర్శిగా, ఎ. పల్లయ్య ఆర్గనైజర్‌గా, ఎం. కొండయ్య కోశాధికారిగా ఎన్నుకో బడినారు. - మా. వి.

ఏడిగల్లు నిషేధం!

వెంకటూరి తాలూకా (దిల్లలో మాజీ సర్‌పంచ్ శ్రీ సజ్జ పోలిరెడ్డికి చెందిన రైసుమిల్లు కరెంటుబిల్లు కట్టనందున వ్యవ సాయానికి చందాలివ్వని కారణంగా, ప్రస్తుత సర్‌పంచ్ శ్రీ కర్తిరెడ్డి సుబ్బారెడ్డి ఆ మిల్లులో ఎవ్వరూ దంపకం వేసుకోకూడ దని నిషేధాజ్ఞలు జారీ చేశారట. వేసు కున్నవారికి రూ 50 లు జరిమానా విధింప బడుతుందని గ్రామంలో దండోరా వేయిం చారట. ఇదేమి ప్రజాస్వామ్యం అని వివాదం ప్రకటిస్తున్నారు శ్రీ పోలిరెడ్డి.

ఈ నిరంకుశ, నిర్బంధ వ్యవహార మేమిటో కలెక్టరుగారు విచారించడం అవ సరం. జరిమానా విధింపును గూర్చి దండోరా వేయించింది నిజమైతే, దానిపైన గట్టి చర్య తీసుకోవడం కూడా అవసరం.

మాటకచేరి

(రెండవ పేజీ కొరవ)

ఆయన పేరు– డాక్టర్ కొండగుంట సుందరేశం. వట్టి పదారణాల తెలుగు వాడు నెల్లూరులో పుట్టి, నెల్లూరులో పెరిగి, మన వి. ఆర్. హైస్కూల్లో, తర్వాత ఇంటర్మీడియెట్ దాకా వి. ఆర్. కాలేజిలో చదివిన నెల్లూరు బిడ్డ.

ఈనాడాయన వొక మహామేధావి గణితశాస్త్రరంగంలో కీర్తిపతాకను ఎగురవేసి, 'అతని తండ్రిసాటి చతుర్థి పరిశమహిళమ్మునన్' అన్నంత టి గుర్తింపుపొంది, అంతర్జాతీయ ఖ్యాతి నార్జించిన మనిషి.

అంతటి గణితశాస్త్రజ్ఞుని పరిచయం చేయడం, ఆయన వ్యక్తిత్వవిశేషాలను విశ్లేషించడం– బొమ్మికేళ్ళ ఎంతయ్యా అంటే బొమ్మిచొక్కటను బీపాట మొదలు పెట్టిందే చెప్పలేని– ఈ కాలమిన్నుక తలకుమించినపనే అయినా, మన నెల్లూ రియుడు, తద్వారా మనకు ఆత్మీయుడు అనే చొరవతో ఆయన్ను గురించి నాలుగు మాటలు రాయడానికి సాహసిస్తున్నాను.

సుందరేశంగారు మూలపేట వాస్త వ్యుడు, హెడ్‌గుమాస్తాగా రిటైరైన స్వర్గీయ కొండ గుంట శరరయ్యగారి కుమారుడు. మధ్య తరగతిలో క్రిందిశ్రేణికి చెందిన సాదా కుటుంబంనుండి వచ్చినవాడు. కనీస సౌక ర్యాలతో చదువుసాగించి, కేవలం తన ప్రతిభావ్యుత్పత్తులతో మేధోసంపత్తితో విదేశ గణితశాస్త్రవేత్తలదృష్టి నాకట్టు కున్న చదువుల పట్టు.

చదువు పూర్తయినతర్వాత కొంతకాలం ఎస్. వి. యూనివర్శిటీలో లెక్చరరుగా పనిచేసి, తర్వాత ధార్వార్‌లో మ్యాథమే టిక్స్ శాఖకు రీడర్ అయ్యారు. లెక్కల్లో తలలుపండిన పండితులే అరిచిపడే Geometry of Bonach Spaces ను దీక్షతో అధ్యయనంచేసి, ఆ సబ్జెక్టు మీద కొన్ని వ్యాసాలురాసి విదేశ విశ్వ విద్యాలయాలకు పంపారు ఆ వ్యాసాలకు విదేశ గణితశాస్త్రజ్ఞులు ముగ్ధులై ఈ మద్దిలోమాణిక్యాన్ని గుర్తించారు, తమతో పనిచేయమని ఆహ్వానించారు.

1961 లో సుదరేశం అమెరికా వెళ్ళారు విక్టర్. ఎల్. క్లీ అనే ప్రొఫెసర్ ఆహ్వానంపై వాషింగ్టన్ యూనివర్శిటీలో చేరి "Functional Analysis on Infinite Dimensional Convexity" మీద పరిశోధనచేశారు. నేషనల్ సైన్స్ ఫౌండేషన్ అనే మన యు. జి. సి లాంటిసంస్థ ఆయనకు ఆర్థికసహాయం చేసి, పరిశోధనాభివృద్ధికి దోహదం కల్పిం చింది.

'బోనక్ స్పేసెస్' అంటే కొమ్ములు [illegible] గిన ప్రొఫె[illegible] [illegible] [illegible] [illegible] [illegible] దావనిసిగా ఆ శాస్త్ర గురి [illegible] యిల్లా చెప్పుకో వ్యా– ఒక బిందువునుండి మరొకబిందువుకు గల దూరం కొలవడానికి మనకు కొన్ని కొల మానాలున్నాయి. నెల్లూరు నుండి గూడూ రుకు దూరమెంత అంటే యిన్నిమైళ్ళు లేక యిన్ని కిలోమీటర్లు అని చెప్పుకోగలం అల్లా కొలవడానికి వీలైనవి కొన్ని వున్నాయి. ఒక గోళంమీద దూరం కొలవాలంటే మనకొలతలు పనికిరావు; రోదసిలో దూరంచెప్పాలంటే మన కొలత బద్దలు పనికిరావు. అల్లాంటిదూరాన్ని కొలిచే శాస్త్రమే 'జామెట్రీ ఆఫ్ బోనక్ స్పేసెస్'. 1942 లో నాజీ దురాగతా లకు బలైన బోనక్ అనే మహాశయుడు కనిపెట్టిన గణితశాస్త్ర సూత్రమిది. దీనికి మొదట ఆయన 'బి స్పేసెస్' అని పేరుపెట్టారట. ఆయన మరణానంతరం ఆ 'బి' అంటే ఏమిటో ఎవరికీ అంతు బట్టక, బహుశా ఆయనపేరులోని మొదటి అక్షరమే కావొచ్చునని వూహించి 'బోనక్ స్పేసెస్' అన్నారట.

అందులో డాక్టరేట్ పొందిన మొట్ట మొదటి గణితశాస్త్రజ్ఞుడు సుందరేశం. డాక్టరేట్ పొందిన తర్వాత సుందరేశం సరసరా పైకొచ్చేశారు; తాను అందుకో లేని ఎత్తులు లేవని నిరూపించుకున్నారు.

1965 లో పిట్స్‌బర్గ్– 'కార్నిగీ ఇన్స్ టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ' లో అసిస్టెంట్ ప్రొఫెసర్ అయ్యి, 1966 లో సీనియర్ పోస్టు డాక్టరల్ ఫెలో అయ్యారు తన గులుతిని చెయ్యికడుక్కున్నట్లు అంకితతో తన పరిశోధనకు సబ్జెక్టుకు దామరి కొన్ని ప్రాబ్లమ్స్ మీద పరిశోధనలు జరి పారు ఆర్లిక్ స్పేసెస్(Orlicz spaces) మీద మూడువ్యాసాలు రాశారు.

కకే అనే జర్మన్ ప్రొఫెసరు సుంద రేశంగారి థీసిస్ చదివి, ముగ్ధులైపోయి, 1967 లో దాన్ని అచ్చువేయించారు. ఈ నాడు మన సుందరేశంగారి గణితశాస్త్ర పరిశోధక గ్రంథాన్ని విదేశ శాస్త్రజ్ఞులు కళ్ళకద్దుకుంటున్నారు. బోనక్ స్పేసెస్ మీద ఆయనకే తొలిమాటగా, తుదిమాటగా పరిగణిస్తున్నారు. 1967 లో మాంట్రియల్ (కెనడా) లో జరిగిన 'International Conference on Complex Analysis of Several Comlpex Variables' కు సుందరేశంగారు ప్రత్యేకాహ్వా నితులుగా హాజరయ్యారు.

రెండునెలలు సాగిన ఆ అంతర్జాతీయ సమావేశాల తర్వాత సుందరేశంగారు కొలంబియా– మిస్సౌరీ యూనివర్శిటీలో అసోసియేట్ ప్రొఫెసరుగా నియమింప బడి, ఏడుమాసాలు ఆపదవిలో వున్నారు ఇంతలో ఆయన మాతృసంస్థ కార్నిగీ యిన్స్టిట్యూట్ 'కార్నిగీ మెలన్ ఇన్స్టి ట్యూట్' గా రూపొందింది. అక్కడికాయన అసోసియేట్ ప్రొఫెసర్‌గా వచ్చి, 1971లో ప్రొఫెసరయ్యారు

అక్కడ పనిచేస్తూనే మొన్నమార్చిలో పారె(సు)లో 'ఇన్స్టిట్యూట్ ఆఫ్ మ్యాథ మేటిక్స్' కు విజిటింగ్ ప్రొఫెసరుగా వెళ్ళి వచ్చారు.

బోనక్ స్పేసెస్ మీద పరిశోధనచేసి, ఆ శాఖలో 'లీడింగ్ అథారిటీ' అనిపించు కున్న గణితశాస్త్రవేత్త ప్రపంచం మొత్తం మీద సుందరేశంగారు తప్ప మరొక్కరు లేరు. ఇటీవల ఆయన రాసిన 'Geometry of Bonach Spaces' త్వరలో పబ్లిష్ కాబోతున్నది. ఆ సబ్జెక్టు మీద యింతవరకు ఎవ్వరూ పుస్తకం రాయడానికి సాహసించలేదట. గణిత శాస్త్ర రంగంలో అదొక మైలురాయి అవ వచ్చు

అన్ని విధాలుగా మన సుందరేశం అగణితఖ్యాతి గడిస్తున్నా మనదేశం ఆయన్ను గురించి అంతగా పట్టించుకోవడం లేదంటే అది మన దౌర్భాగ్యం, కావి దారిద్ర్యమే అనుకోవాలి. అవస్థల్లోపడి ఒకసారి చండీఘర్ యూనివర్శిటీనుంచి సుందరేశంగారికి పిలుపు వచ్చిందట. అమెరికాలో వున్నత పదవులు, సంపాదన లేకపోయినా పుట్టిన గడ్డకదా అనే మమకారంతో ఆ ఆఫరును అంగీక రించారట. వలావారేదికి వచ్చేయండి– అనికూడా రాశారట ఆ యూనివర్శిటీ మహాశయులు. సరేకదా అని సంతోషంతో మూటాముల్లె సర్దుకొని ఆ ఉత్తరుకోసం ఎదురుచూస్తూ కూచున్నారట. ఆ తేది దాటిపోయింది; అల్లాంటి తేదులు పెద్ద వచ్చివెళ్ళాయి. ఇంతవరకు ఆ ఆర్డరు రాకుండా, కనీసం ఒకజాబుముక్కయినా పదకు యూనివర్శిటీ నుంచి రాలేదట సుందరేశంగారికి!

సుందరేశంగారు వెలరోజుల క్రితం సెలవుమీద ఇండియాకి వచ్చారు. పదిపది హేను రోజులుగా నెల్లూర్లో వున్నారు. దేశం సంగతి పోనీండి– మనరాష్ట్రంలో మూడు యూనివర్శిటీలున్నాయి. అదీ పోనీండి– మన వి. ఆర్. కాలేజిలో చదవు కున్నవాడుకదా ఆయన– వాళ్ళయినా ఆయన్ను ఆహ్వానించి విద్యార్థులకో ఒక సభలో, లెక్చరర్లతో ఒక ఇష్టాగోష్ఠి ఏర్పాటు చేయవచ్చుగదా? ఆయన సబ్జెక్టు విద్యార్థులకు అంతుబట్టకపోవచ్చు– ని ఆయన అనుభవాల వివరించవచ్చునే! 'మిలాగానే ఈ కాలేజిలో చదివి హిమో త్తుంగ శిఖరాలందుకున్న మహామేధావి ఈయన' అని పరిచయంచేస్తే వెయ్యి మంది విద్యార్థుల్లో ఒక్కడైనా ఇన్స్పైర్ కాడా? ఏది బోదా చెప్పండి?

——

మెషీన్ తయారీ

సిమెంటు కాంక్రీటు పైపులు


3 అంగుళముల డయామీటరు మొదలు 4 అడుగుల డయా మీటరు వరకు అన్ని సైజులలో అన్ని రకముల ఇండియన్ స్టాండర్డు స్పెసిఫికేషన్ ప్రకారం తయారుచేసి యివ్వబడును

మీ అవసరాలనుగూర్చి మా ఇంజనీరుతో సంప్రదించవచ్చును.

కృష్ణా ఇండస్ట్రీస్

నవలక్ తోటలు నెల్లూరు-

— ఫోన్ ఫ్యాక్టరి 9; ఆఫీసు 39 —



ఉమామందిర్ ట్రేడింగ్ కార్పొరేషన్

ట్రంకురోడ్డు - నెల్లూరు.

మావద్ద హిమవంతుని చల్లదనాన్ని అందించే

"ఏరోలెక్సు పంకాలు"

మీ కారుకు అవసరమైన - అందమైన

"అరిస్టో ఎయిర్ ఫిల్లర్లు"

ఇంకా: ఆనంద్ కార్ బ్యాటరీలు, దేశప్రియా మోటారు బ్యాటరీలు నోవా రీచార్జిబుల్ టార్చీలు, టెలిఫోన్ ఏంప్లిఫయర్లు, ఇంటర్ కమ్యునికేషన్ సెట్లు, మరియు కోన్-ట్రాన్సిస్టర్ రేడియోలు లభించుతాయి.

గమనిక: ఏరోలెక్సు ఫ్యాన్సు అరిస్టో ఎయిర్ ఫిల్లర్లకు ఆంధ్ర ప్రదేశ్‌కు–డి ఏజెంట్లు కావలెను వివరములకు:

ఉమామందిర్ ట్రేడింగ్ కార్పొరేషన్

14/266 ట్రంకు రోడ్డు - నెల్లూరు.

Edited, Printed and Published by M. Sree Ramamurthy, at the Zamin Ryot Press, 179, Tipparajuvari Street, Nellore (A. P.)